జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు

**ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధమైనట్లుగా వార్తలు**

**తమ గగనతలాన్ని మూసేస్తూ ఇరాన్ ఆదేశాలు**

టెహ్రాన్,మే23(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతుండగానే.. ఇరాన్‌పై

మిగతా1 2లో..

## తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

**యాప్ రూపొందించినట్లు సజ్జన్నార్ వెల్లడి**

హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 24 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 74 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిష్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

**పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు**



న్యూఢిల్లీ,మే24(ప్రజాజ్యోతి): పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు ఓ ప్యాట్రన్ ఫాలో అవుతున్నట్లు సోషల్

మిగతా 12లో..



## భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం

- అమెరికాకు భారత్ కీలక భాగస్వామి
- మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు

న్యూఢిల్లీ,మే24(ప్రజాజ్యోతి): భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు.

మిగతా 2లో..



# గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

## జూనియర్ కాలేజీల్లో మహద్యాహ్న భోజనం

- గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
- కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు
- తెలంగాణ మంత్రివర్గం ఆమోదం
- క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు
- రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున మంజూరు
- పాత ఇందిరమ్మ ఇల్ల పూర్తికి నిధులు కేటాయింపు
- జూన్ 1న ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం
- కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

మిగతా 12లో..

## యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

- వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ



యాదగిరిగుట్ట,మే23(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు

మిగతా 12లో..

## 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'

హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): ఈ నెల 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా' పేరిట పోరుబాట నిర్వహించేందుకు భాజపా సిద్ధమవుతోంది.

మిగతా 12లో..

# భానుడు ఉగ్రరూపం

- దేశవ్యాప్తంగా భానుడి భగభగలు
- బయటకు రావాలంటే భయపడతున్న జనం
- తెలుగు రాష్ట్రాల్లో మండుటెండలు
- కొత్తగూడెంలో అత్యధికంగా 47 డిగ్రీలు
- ఉమ్మడి పాలమూరులో గాలివాన బీభత్సం
- పిడుగుపాటుకు ఒక వ్యక్తి, పశువులు మృతి



న్యూఢిల్లీ,మే23(ప్రజాజ్యోతి): దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల

మిగతా 2లో..

## తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

- వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు
- మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున పరిహారం
- పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటీ సమీక్ష

హైదరాబాద్,మే23(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత

మిగతా 2లో..

# సమన్వయం లోపమే..

- దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు
- చిన్నారుల అంతర్థానంపై సుప్రీంకోర్టు ఆందోళన
- కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
- అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం



న్యూఢిల్లీ,మే24(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం

మిగతా 2లో..



## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు.

మిగతా 12లో..

## బెస్ట్ బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు అందుకున్న డాక్టర్ వెంకట్



జన్నారం, మే 23 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ఉత్తర తెలంగాణ ప్రాంతీయ సమన్వయకర్తగా, ప్రముఖ వన్యప్రాణి పరిశోధకుడిగా సేవలందిస్తున్న డాక్టర్ వెంకట్ అణగందుల బెస్ట్ బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు ను అందుకున్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ సందర్భంగా తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బిర్లా సన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ కార్యదర్శి నదీమ్ ఐఏఎస్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్ కత్రాడే ఐఏఎస్ చేతుల మీదుగా ఈ అవార్డున అందుకున్నారు. అరుదైన మరియు తక్కువగా తెలిసిన జీవజాతుల డాక్యుమెంటేషన్, సంరక్షణలో విశేష కృషి చేసినందుకు, ముఖ్యంగా వివిధ రకాల మాక్రోఫంగై జాతులు, నీటి మీద ఆధారపడే పక్షులు శీతాకాల వలస పక్షులు ఫాల్కన్ జాతుల అధ్యయన మరియు సంరక్షణలో కృషి చేసినందుకుగాను డాక్టర్ వెంకట్ అనగందుల ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సంరక్షణవేత్తలు మరియు అటవీ శాఖ అధికారులు డాక్టర్ వెంకట్ చేస్తున్న క్షేత్రస్థాయి పరిశోధనలు మరియు వన్యప్రాణి సంరక్షణ సేవలను ప్రశంసించారు. హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ, డైరెక్టర్ ఇమ్రాన్ సిద్ధికి మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ విద్య రంగాల్లో డాక్టర్ వెంకట్ అనేక సంవత్సరాలుగా చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని అభినందించారు. జన్నారం ఎఫ్డీవో రామ్మోహన్ తో పాటు పలువురు అటవీ శాఖ అధికారులు డాక్టర్ వెంకట్‌ను అభినందిస్తూ తెలంగాణ జీవ వైవిధ్యాన్ని శాస్త్రీయంగా నమోదు చేసి సంరక్షణ చర్యలకు తోడ్పడుతున్నందుకు ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తూ, ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడటంలో పరిశోధకులు, స్థానిక సమాజాలు మరియు సంరక్షణ సంస్థల పాత్ర ఎంతో ముఖ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బద్రినాయక్



జన్నారం, మే 23 (ప్రజాజ్యోతి) : బిజెపి ఎస్టీ ముహూర్త రాజశేఖర్ రెడ్డి జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు అజ్మీర బద్రీనాయక్‌ను నియమిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నానని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియామకానికి కృషి చేసిన ఎంపీ గెడం నగేష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రఘునాథ్ రావు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా..

### తలసేమియా చిన్నారుల కోసం

### జూన్ 2న మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

మంచిర్యాల, 23,మే (ప్రజా జ్యోతి) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న మంచిర్యాల జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ బాధిత చిన్నారుల కోసం భారీ స్థాయిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో సింగరేణి కార్మికులు, అన్ని ట్రేడ్ యూనియన్లు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల స్ఫూర్తితో స్వరాష్ట్ర పండుగను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి తప్పనిసరిగా రక్తమార్పిడి అవసరమవుతుందని తెలిపారు. అలాంటి చిన్నారులకు రక్తదానం ద్వారా పునర్జన్మ ఇచ్చినట్లవుతుందన్నారు. సింగరేణి కార్మికులు, కార్మిక నాయకులు, ట్రేడ్ యూనియన్లు మానవతా దృక్పథంతో మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కోరారు. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే సింగరేణి కార్మిక లోకం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ద్వారా తెలంగాణ యోధులకు నిజమైన నివాళి అర్పించిన వారవుతారని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువకుడు, స్వచ్ఛంద సేవా కార్యకర్త, కార్మిక సోదరులు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక్క యూనిట్ రక్తం ఒక చిన్నారి జీవితంలో చిరునవ్వు నింపుతుందని, మంచిర్యాల జిల్లాను తలసేమియా బాధితులకు ఆదరణ జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. రక్తదాన శిబిరాల నిర్వహణకు, మరిన్ని వివరాలకు మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా తలసేమియా ఁ సికిల్ సెల్ ట్రాన్స్‌ఫ్యూజన్ ఇన్‌చార్జ్ కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తెలిపారు.

## టీజీ పాలీసెట్ ఫలితాల్లో "స్టేట్ ప్రథమ" ర్యాంకు సాధించిన స్లేట్ విద్యార్థిని

### అభినందించిన స్లేట్ విద్యాసంస్థల ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి



జన్నారం, మే 23 (ప్రజాజ్యోతి) : శనివారం రోజు విడుదలైన టీజీ పాలిసెట్ 2026 ఫలితాల్లో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ పాఠశాలకు చెందిన అల్వియా షిఫాలి స్టేట్ ప్రథమ ర్యాంక్ సాధించినట్లు స్లేట్ విద్యాసంస్థల ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శనివారం విడుదలైన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అల్వియా షిఫాలి ఎంపీసీ విభాగంలో 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుందని, అలాగే ఎంబైపీసీ విభాగంలో రాష్ట్ర 25వ ర్యాంకు సాధించిందని ఆయన తెలిపారు. స్టేట్ ప్రథమ ర్యాంకు సాధించిన అల్వియా షిఫాలీ మొదటి నుండి ఎంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదివేదని, టెన్త్‌లో మండల టాపర్‌గా నిలవడమే కాకుండా, ఇప్పుడు పాలిసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం తమ పాఠశాలకే కాక మంచిర్యాల జిల్లా మొత్తానికి గర్వకారణం" అని కొనియాడారు. విద్యార్థినిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను వారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో అల్వియా షిఫాలీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ బడిలో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు

- ప్రతి రోజు బడికి వచ్చేలా ప్రత్యేక చర్యలు
- విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ప్రభుత్వ బడి ప్రధానోపాధ్యాయులు అరవింద్ మైస







మామడ మే 24 (ప్రజా జ్యోతి) : పోన్కల్‌లో ఉన్న ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యా రంగంలో కొత్త మార్పులకు శ్రీకారం చుడుతోంది. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో తరగతులను ప్రారంభించడానికి, నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులకు బోధన అందించేందుకు వెల్ క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని తల్లి దండ్రులు గమనించి మీ యొక్క విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలకు పంపవలసిందిగా ప్రధానోపాధ్యాయులు అరవింద్ మైసా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. చిన్నారులకు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడంతో పాటు ఆటపాటల ద్వారా ఆనందకరమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ, ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి చదువుపై ఆసక్తి పెంచుతున్నారు. పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత కల్పించారు. ప్రతి తరగతి గదిలో ఫర్నిచర్ ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన వాతావరణం లో బోధన కొనసాగిస్తున్నారు. ఏఐ ఆధారిత కంప్యూటర్ శిక్షణతో విద్యార్థు లను భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉ పాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు. ముఖ్యంగా ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు ప్రధానోపాధ్యాయుడు అరవింద్ మైసా స్వయంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుపై పర్యవేక్షణ చేయడం విశేషం. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. పోన్కల్ గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రధానోపాధ్యాయుడు అరవింద్ మైసా కోరారు.

## కనీస వేతనాల పెంపులో డా.బి.జనక్ ప్రసాద్ కృషి ఫలించింది

- కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కార్మిక పక్షపాతిగా నిరూపితమైంది
- ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావు



మంచిర్యాల, 23,మే (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, సంస్థలు, సేవారంగాలలో పనిచేస్తున్న సుమారు కోటి 11 లక్షల మందికి పైగా కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మిక కుటుంబాల్లో సంబరాలను నింపిందని ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాల సమగ్ర సవరణ జరగకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణం, జీవన వ్యయం, ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు అత్యవసరమైందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుంచే కార్మికుల కనీస వేతనాల పెంపు కోసం నిరంతర కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, సభ్యులు, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి కార్మికులకు న్యాయం జరిగేలా సమగ్ర నివేదికలు సమర్పించారని తెలిపారు .డా. బి. జనక్ ప్రసాద్ చేసిన కృషి ఫలితంగానే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారని, ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమంలో కొనసాగుతున్న డా. బి. జనక్ ప్రసాద్ కార్మికుల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, కనీస వేతనాల పెంపు అవసరాన్ని ఉపసంఘానికి కూలంకషంగా వివరించడంతో కార్మికులకు న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు కనీస వేతనాల్లో ఎటువంటి పెంపు లేకపోయినా, ప్రస్తుత ప్రభుత్వం జూన్ 1 నుంచి కొత్త వేతనాలను అమలు చేయాలని నిర్ణయించడం కార్మిక లోకానికి గొప్ప ఊరటనిచ్చే విషయమన్నారు. మేడే సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో డా. బి. జనక్ ప్రసాద్ కనీస వేతనాల పెంపుదల అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు ప్రారంభించిందన్నారు. కొత్త వేతన వ్యవస్థలో రాష్ట్రాన్ని మూడు జోన్లు, నాలుగు కేటగిరీలుగా విభజిస్తూ అన్‌స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16,000కు, సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.13,152 నుంచి రూ.17,000కు, స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.13,772 నుంచి రూ.18,500కు, హైలీ స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.14,607 నుంచి రూ.20,000కు పెంచినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 9,37,455 సంస్థల పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఈ నిర్ణయం ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. గతంలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా బోనస్ ఇప్పించడంలో కూడా డా. బి. జనక్ ప్రసాద్ విశేష కృషి చేశారని, ఇప్పుడు కనీస వేతనాల పెంపులో కూడా ఆయన పాత్ర కీలకమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చినట్లే, ఇప్పుడు కార్మికులకు కనీస వేతనాలను పెంచి మరోసారి కార్మిక పక్షపాతి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని జెట్టి శంకర్రావు వివరించారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సంబంధిత అధికారులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు కార్మిక లోకం తరఫున జెట్టి శంకర్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగస్వామి, కలవేని శ్యామ్, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, లేగల శ్రీనివాస్, పిన్నింటి మల్లారెడ్డి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, రిక్కల గోపాల్ రెడ్డి, జీవన్ రావు, వెంకటేశ్వర్లు, కారు కోరి మనోజ్, యూనియన్ ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- కేంద్ర ప్రభుత్వం వెంటనే ఓబీసీ కుటుంబాల లెక్కింపు చేపట్టాలి - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్




మంచిర్యాల, 23, మే (ప్రజాజ్యోతి) : జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ఈ తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు . బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓబీసీ కుటుంబాల లెక్కింపును చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా బీసీ జనాభాను అధికారికంగా లెక్కించాలని, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలని బీసీ సమాజాలు ఎన్నో ఏళ్లుగా చేస్తున్న పోరాట ఫలితమే ఈరోజు వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అని అన్నారు. దేశంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను సరిచేయడానికి కులగణన అత్యంత అవసరమని, ప్రభుత్వాలు సంక్షేమ విధానాలు రూపొందించాలంటే కులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలు అవసరమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేయడాన్ని ఆయన స్వాగతించారు. వెనుకబడిన వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని అన్నారు. కులగణన చేస్తామని హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూసిందని విమర్శించిన ఆయన, సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రస్తుతం జరుగుతున్న కుటుంబాల లెక్కింపులో బీసీ కుటుంబాల వివరాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా లెక్కలను సుప్రీంకోర్టు సమర్థించడం హర్షణీయమని అన్నారు . నరెడ్ల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు మెంత్యాల సంతోష్, కుడుకా మోహన్, తాటిపాముల సమ్మయ్య, బోట్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ మియాపురం వీరాచారికి అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభలో కీలక పదవి



మంచిర్యాల, 23,మే (ప్రజాజ్యోతి) : అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, జిల్లా సలహాదారుగా మంచిర్యాల జిల్లాకు చెందిన బ్రహ్మశ్రీ మియాపురం వీరాచారిని నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రహ్మశ్రీ మియాపురం వీరాచారి ఎన్నో సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న అనేక మందికి సహాయ సహకారాలు అందించి విశ్వకర్మ సమాజంలో మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మశ్రీ మియాపురం వీరాచారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

### - డాక్టర్ గుండేటి నాందేవ్



మంచిర్యాల, 23,మే (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ బాలాజీ స్కూల్ ఆర్కే-6 గుడిసెల ప్రాంతంలో శనివారం హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) డాక్టర్ గుండేటి నాందేవ్ నాయకత్వం వహించారు. ఏఎన్ఎం త్రివేణి మరియు ఆశా వర్కర్లు పాల్గొని ప్రజలకు వేసవి తీవ్రత, వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఎండలో తిరిగే చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు తాగాలని, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ నాందేవ్ సూచించారు. అలాగే ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి హెల్త్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందించిన ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్) ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ ఏఎన్ఎంలు త్రివేణి . ఆశా వర్కర్లు ఆడపు శ్యామల కే స్వర్ణలతబి శ్రీదేవి జే.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్



సారంగాపూర్, మే 23, ప్రజా జ్యోతి : వ్యవసాయ మార్కెట్ లో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది, కౌట్ల గ్రాజూ చైర్మన్ ఆయిర నారాయణ రెడ్డి ప్రారంభించరు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధర 3699/- కావున రైతులందరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో జొన్న పంటను విక్రయించాలని దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయకాంత్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నర్సయ్య, గోదాం ఇంచార్జి సోమ్లా నాయక్, నాయకులు భూమారెడ్డి, నారాయణ రెడ్డి, సోహెల్, రైతులు పాల్గొన్నారు.

## బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లకు ఘన సన్మానం



సోనాల, మే 23 (ప్రజాజ్యోతి) : సోనాల మండల కేంద్రానికి చెందిన, నూతనంగా ఎన్నికైన బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్, డిసిసి జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ లో ప్రతి కార్యకర్త కు గుర్తింపు వస్తుందని, పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, సర్పంచ్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, అమృత్ రావ్ పాటిల్, రామాయి. రవీందర్ , భీంరావు పాటిల్, విజయ్ భాస్కర్, మాధవరావు, నరేందర్, భోజరాజు, జ్ఞానేశ్వర్, మారుతి, అంకుష్, చెట్లపెల్లి సుధీర్, సంతోష్, సత్యనారాయణ,తదితరు పాల్గొన్నారు..

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి : పీడీ రవీందర్



నేరడిగొండ, మే 23 (ప్రజాజ్యోతి) : మండలంలోని కుమారి గ్రామంలో శనివారం ఐకెపి ఆధ్వర్యంలో రైతులకు నర్సరీ మునగ, వెదురు పెంపకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పీడీ రవీందర్, డీపీఎం శోభారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయంగా మునగ, వెదురు పెంపకం చేపట్టడం ద్వారా మంచి లాభాలు గడించవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను మరింత పెంచాలని, వేసవి దృష్ట్యా కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటితో పాటు అన్ని సరైన సౌకర్యాలు కల్పించాలని పీడీ రవీందర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత్, ఈసీ కరీముద్దీన్, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, వీజీఎస్ రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఐకేపీ సిబ్బంది మరియు స్థానిక రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడికి సన్మానం



నేరడిగొండ, మే 23 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుర్మే మహేందర్‌ను మాల మండల సంఘం ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవిని చేపట్టేలా ఎదిగిన కుర్మే మహేందర్ ప్రయాణం అభినందనీయమన్నారు. దళిత సమాజానికి ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. మహేందర్‌కు ఈ పదవి దక్కేందుకు సహకరించిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ సోయం బాపురావులతో పాటు, ముఖ్యంగా బోథ్ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్‌కు మాల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాల సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆడేళ్లు, మాల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మే నారాయణస్వామి, సంఘం నాయకులు చిప్పరి రాజేశ్వర్, దావుల శ్రీనివాస్, అరవింద్ కుమార్, దావుల ప్రశాంత్, మద్దెల దయాకర్, నవీన్ కంటిగ, క్రాంతి కుమార్, కృష్ణ, బంటి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి : నిర్వాహకుల పిలుపు

### - గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయం

అడ్డాకుల, మే 23 ( ప్రజా జ్యోతి )

హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా వచ్చే నెల అడ్డాకుల మండల కేంద్రంలోని సంత బజారులో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు, హిందూ యువకులు పిలుపునిచ్చారు. శనివారం అడ్డాకులలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన సమావేశంలో యువకులు పాల్గొని సమ్మేళనం నిర్వహణకు



సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 27న మండల పరిధిలోని కొత్తపల్లి, తిమ్మాయిపల్లి తండా, కాటవరం, గుడిబండ, శాకాపూర్, పోనకల్, నందిపేట్, రాచాలపెద్ద, పెద్ద మునగాలచేడు, చిన్న మునగాలచేడు తదితర గ్రామాల్లో హిందూ బంధువులు, మహిళలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమ్మేళనం విజయవంతం కోసం జన సమీకరణ, ప్రసాద వితరణ, స్టేజి అలంకరణ, వక్తల ఆహ్వానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సభ నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు తదితర అంశాలపై చర్చించి బాధ్యతలు కేటాయించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 27న ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకుని కార్యక్రమ ఏర్పాట్లలో పాల్గొనాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

## ఇసుక మాఫియా ఆటకట్టించిన అధికారులు

### – కొత్తపల్లి అక్రమ క్వారీలో హిటాచీలు సీజ్..

మిడ్జిల్/మహబూబ్ నగర్ మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ గైరాన్ భూముల్లో కొనసాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై మండల అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ ఇసుక మాఫియా కార్యకలాపాలపై వచ్చిన ఫిర్యాదులపట్ల స్పందించిన అధికారులు శనివారం అక్రమ క్వారీలో తనిఖీలు నిర్వహించి హిటాచీలు, బండ్లను సీజ్ చేశారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 80లో 6 ఎకరాలు, సర్వే నంబర్ 88లో 1.33 గుంటలు, సర్వే నంబర్ 95లో 2.21 గుంటలు, సర్వే నంబర్ 97లో 7.35 గుంటలు, అలాగే నదీనాల పరిధిలోని సుమారు 16 ఎకరాల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఇసుక వ్యాపారానికి అడ్డంకులు రాకుండా కొంతమంది రైతులకు డబ్బు ఎర చూపడంతో పాటు, భూముల్లోకి రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తుపాకులతో బెదిరింపులకు దిగుతున్నారనే సమాచారం కూడా అధికారులకు చేరినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక మాఫియా ఎత్తుగడలను ముందుగానే పసిగట్టిన మిడ్జిల్ మండల తహసీల్దార్ గంగాపురం రాఘవేందర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్రమ తవ్వకాలకు వినియోగిస్తున్న హిటాచీలు, అక్కడ ఉన్న బండ్లను సీజ్ చేసి తదుపరి చర్యలు ప్రారంభించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# యువత నైపుణ్యాల పెంపుతోనే ఉపాధి అవకాశాలు

### – క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి: ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు





కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే 1న మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి జిల్లాకు చెందిన 17 మంది యువత వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు సాధించగా వారికి ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన యువతను ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

యువత ఆధునిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖకు సంబంధించిన బ్రాండింగ్ కిట్లను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జానకి

### – మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక వాహన తనిఖీలు.. 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిస



రిగా పాటించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా శుక్రవారం రాత్రి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, చెక్‌పోస్టుల వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ అప్పయ్య మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు మరియు ప్రయాణికులు సీట్ బెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొన్ని నిమిషాల నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ప్రత్యేక తనిఖీలలో మొత్తం 552 ద్విచక్ర వాహనాలు, 378 కార్లు మరియు ఆటోలను తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన 13 వాహనాలను సీజ్ చేయగా, 64 ఈ-చలాన్లు జారీ చేశారు. అదనంగా 12 ఈ-పెట్టి కేసులు, 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. ప్రమాద రహిత మహబూబ్‌నగర్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం గడువులో పూర్తి చేయాలి

### - రూ.7.50 కోట్లతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 23 (ప్రజాజ్యోతి):

వనపర్తి జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. భవనం వద్ద నీరు నిల్వ కాకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్, ఎలివేషన్ పనులను ఆకర్షణీయంగా,





నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపూర్‌లో రూ.7.50 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటికే రూ.5 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.2.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ మ్యాప్‌ను పరిశీలించి, జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను నాణ్యతతో చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ విజయ్ మోహన్, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ భాస్కర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జిల్లావ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్,రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్‌పై సమీక్ష నిర్వహించారు.ఈ





సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్-1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.జీవో నంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు,రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గద్వాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్,సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూభారతి,ఐజీఆర్ఎస్ అప్డేషన్లను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం : యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### – "భారత్ ఫ్యూచర్ సిటీ"తో లక్షలాది ఉద్యోగాలు.. – యువత భవిష్యత్తుకు ప్రభుత్వం ప్రాధాన్యం

మహబూబ్‌నగర్, మే 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )

యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉపాధి



అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన క్రీడలు, యువత, పర్యాటక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టి యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలల్లో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రవేశపెడుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇంజనీరింగ్, లా కాలేజీలు, ట్రిపుల్ ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

"తెలంగాణ రైజింగ్ విజన్-2047" లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును అభివృద్ధి చేస్తూ 40 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, గ్రీన్ ఫార్మా, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహిస్తూ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ యువత అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల



కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వారం వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మే 18 నుంచి 23 వరకు యువత, క్రీడలు, పర్యాటక రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించామని, జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణలు, క్రీడా పోటీలు, మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. జాబ్ మేళాల ద్వారా ఎంపికైన యువతకు ఆఫర్ లెటర్లు, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశామని చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పిల్లలమర్రి, కోయిలసాగర్ ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు 2కే వాకథాన్‌లు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా ద్వారా ఎంపికైన ఉద్యోగార్థులకు ఆఫర్ లెటర్లు, సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు ప్రదానం చేసి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహా రెడ్డి, పరిశ్రమల శాఖ డీఎం యాదయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

పరకాల, మే 23 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డులకు చెందిన గూడెల్లి మల్లమ్మ, మంద ఈశ్వమ్మ ఇటీవల మృతిచెందగా, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

--------

9

ఘనంగా చిన్నారి 'నాపాజా' ప్రథమ పుట్టినరోజు వేడుకలు..!



సంగెం, మే 23 (ప్రజాజ్యోతి) : సంగెం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,బిస్మిల్లా కిరాణం అధినేత మహ్మద్ ముత్తు -రంజాన్ బీ దంపతుల మనుమరాలు నాపాజా ప్రథమ పుట్టినరోజు వేడుకలు శనివారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి.?చిన్నారి నాపాజా మొదటి పుట్టినరోజును పురస్కరించుకొని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి నూతన వస్త్రాలు అందించి,కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకకు విచ్చేసిన పలువురు ప్రముఖులు,స్థానికులు చిన్నారి నాపాజా ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా దీవించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు

## ఉర్సు చెరువు బండ్ సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్లు

**వరంగల్ సిటీ, మే 23(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉర్సుగుట్ట రంగసముద్రం చెరువు బండ్ సుందరీకరణ మరియు అభివృద్ధి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్లు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా చెరువు బండ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇంజినీర్ సంతోష్ బాబు, సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మిర్చి పంట దగ్ధం

- రూ.2 లక్షల రూపాయల మేర వాటిల్లిన నష్టం
- బోరున విలపించిన మహిళా రైతు నిర్మల



**ములుగు మే 23 (ప్రజా జ్యోతి) :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మిర్చి పంట దగ్ధమై రూ.2 లక్షల రూపాయల నష్టం జరిగిన సంఘటన ములుగు మండలం అబ్బాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.గ్రామస్తులు, బాధిత మహిళా రైతు నిర్మల తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన రాస నిర్మల తనకున్న రెండెకరాల్లో మిరప పంట సాగు చేసింది. మిరప కాయలను ఏరి శనివారం ఉదయం 20 బస్తాలలో మిరపకాయలు తొక్కి సాయంత్రం మిగితా మిరప కాయలను మిగతా సంచుల్లో తొక్కి మార్కెట్ కు తీసుకు పోదామని పంట చేనుదగ్గరికి వెళ్ళింది.అక్కడ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 20 బస్తాల మిరపకాయలు కాలిపోయి బూడిద కావడం జరిగింది.ఆరుగాలం కష్టపడి సాగుచేసి పండించిన మిరప పంట కాలిపోవడంతో రైతు నిర్మల బోరున విలిపించింది. మిరప పంట దగ్ధంతో రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని రైతు నిర్మల ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు నెలల క్రితం తన భర్త మృతి చెందాడు.తన భర్త పోయి పుట్టెడు దుఃఖంలో ఉండగా తాను కష్టపడి పండించిన మిర్చి పంట కాలిపోగానే మహిళా రైతు నిర్మల బోరున విలిపించింది. కాగా..విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మిర్చి పంట దగ్ధమై నష్టపోయిన మహిళా రైతు నిర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్,గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడు బోడ సాంబయ్య కుటుంబానికి ఆర్థికసాయం

అందజేసిన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**ములుగు మే 23 (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న బోడ సాంబయ్య ఇటీవల వడదెబ్బతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కార్మికుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ..మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వడదెబ్బతో మృతి చెందిన బోడ సాంబయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వెంటనే రూ.4 లక్షల రూపాయల వడదెబ్బతో మృతి చెందిన వారికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియాతో పాటు పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, ములుగు మండల మాజీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డిఆకుతోట చంద్ర మొగిలి,కోళ్ళ వెంకన్న, ములుగు మున్సిపల్ కౌన్సిలర్లు బైకని సాగర్,బైకని ఓదెలు,మాజీ సర్పంచులు గండి కుమార్,ఈసం రామ్మూర్తి,కాకి పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ అనుముల సురేష్,పోరిక శ్యామల్ నాయక్,వెంకటరెడ్డి స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

### స్త్రీ, పురుషులు సమానం అనే భావన

# చిన్న తనం నుంచే అలవాటు చేయాలి

- ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలి - అగ్రంపాడ్ సర్పంచ్ మహేందర్





**ఆత్మకూరు/అగ్రంపాడ్, మే 23 (ప్రజాజ్యోతి) :** ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలని అగ్రంపాడ్ సర్పంచ్ మహేందర్ సూచించారు. శనివారం సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో స్వయం సహాయ బృంద సభ్యులకు లింగాధరిత హింస నివారణ మహిళ రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అగ్రంపాడ్ సర్పంచ్ మహేందర్ పాల్గొని మాట్లాడుతూ.. స్త్రీ పురుషులు సమానం అనే భావన చిన్న తనం నుంచే అలవాటు చేయాలనీ అన్నారు. కుటుంబ స్థాయి నుచ్చే ఆడా పిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచడం ద్వారా, ఆడ పిల్లలు అన్ని అంశాలల్లో మగ పిల్లలకు సమానం అవకాశాలు కల్పించాలి అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడ పిల్లల సంరక్షణ కోసం అనేక ప్రోత్సహం, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆడపిల్లల లింగ నిష్పత్తి మగ పిల్లలతో సమానంగా లేదు అని తెలిపారు. సమాజం లో మహిళలపై జరుతున్న హింసను నిర్ములించటానికి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రానిస్తున్న మహిళలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. కుటుంబ స్థాయి నుంచే స్త్రీ పురుషులు సమానం అని మార్పు రావాలి అని కోరారు. సర్వోదయ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రానించాలంటే ప్రతి మహిళ దైర్యం తో ముందుకు రావాలి అని, ప్రతి మహిళా మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు, సమస్యల్లో ఉన్న మహిళలు 181, 100 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించి మహిళల సమస్యలు పరిష్కరించుకోవాలి అన్ని అన్నారు. సర్వోదయ సంస్థ అందిస్తున్న వడ్డీ లేని ఋణం ద్వారా మహిళలు అభివృద్ధి చెందడం చాలా అభినందనీయమని అన్నారు. సమస్యలలో ఉన్న బాధిత మహిళలకోసం సర్వోదయ సంస్థ ఉచిత కౌన్సిలింగ్, న్యాయ సహాయం, తత్కాలిక ఆశ్రయం మొదలగు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సర్వోదయ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సభ్యులు శిక్షణ అంశాలను గ్రామం లోని తోటి మహిళలతో పంచుకొని వారిలో సహాయపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరిగాం స్వామి, మదాసి కుమార్, ఎలియా మదాసి చేరలు, ఎస్ఎస్జి లీడర్ నిఖిత సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, స్వయం సహాయక సంఘాల లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఒక్క సహాయం ఓ ప్రాణాన్ని నిలబెడుతుంది.. కార్తిక్‌కు అండగా నిలవండి

- రూ.85 లక్షల వైద్యం.. పేద కుటుంబానికి భారమైన బిడ్డ ప్రాణం
- కాలేజీకి వెళ్లాల్సిన వయసులో ఆసుపత్రి మంచంపై కార్తిక్
- దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు



**వరంగల్ జిల్లా, మే23(ప్రజాజ్యోతి) :** పేద కుటుంబంలో జన్మించిన ఓ యువకుడు ప్రాణాంతక అనారోగ్యంతో పోరాడుతూ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన బుడిగె సుధాకర్, సునీత దంపతులకు ఇద్దరు కుమారులు. కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఈ దంపతులు పిల్లలను చదివిస్తూ ఎంతో కష్టపడుతున్నారు. అయితే చిన్న కుమారుడు కార్తిక్ (18) అనారోగ్యానికి గురికావడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది.

**సాధారణ ఇన్ఫెక్షన్‌గా మొదలైన సమస్య..** సంవత్సరం క్రితం కార్తిక్‌కు కాలులో ఇన్ఫెక్షన్ రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. సర్జరీ సమయంలో అతనికి రక్తహీనత తీవ్రంగా ఉండటంతో అధిక మోతాదులో రక్తం ఎక్కించారు. అనంతరం కొంతకాలం ఆరోగ్యం మెరుగుపడి తిరిగి కాలేజీకి వెళ్లడం ప్రారంభించాడు.

**ఒక్కొక్కటిగా బయటపడిన అనారోగ్య సమస్యలు.. :** అయితే కొద్ది రోజులకే మళ్లీ ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో టీబీ, థైరాయిడ్ సమస్యలతో పాటు గుండె సంబంధిత వ్యాధి కూడా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తీసుకెళ్లాలని సూచించారు.

**ఇప్పటికే రూ.14 లక్షలు ఖర్చు.. :** గత 13 నెలలుగా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ కుటుంబం ఇప్పటివరకు సుమారు రూ.14 లక్షలు ఖర్చు చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అప్పులు చేసి, చేతిలో ఉన్న ఆస్తులు అమ్ముకుని చికిత్స కొనసాగిస్తున్నప్పటికీ ప్రస్తుతం మందులు, వైద్యం కోసం డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రాణాలు నిలబెట్టే ఇంజక్షన్‌కు లక్షల ఖర్చు..:** కార్తిక్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో అతనికి తరచూ ఆక్సిజన్ సపోర్ట్ అవసరమవుతోం దని కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల సూచన మేరకు "విన్‌రేవేర్ 45 ఎంజీ" ఇంజక్షన్ ప్రతి 21 రోజులకు ఒకసారి ఇవ్వాల్సి ఉందని, మొత్తం 17 డోసులు అవసరమని చెప్పారు. ఒక్కో ఇంజక్షన్ ధర రూ.4.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉంటుందని, మొత్తం చికిత్సకు రూ.75 నుంచి రూ.85 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.

**దాతలు ముందుకు రావాలని వేడుకోలు.. :** ఇంత భారీ వైద్య ఖర్చులు భరించే స్థోమత తమకు లేదని, దాతలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సహాయం అందిస్తే తమ కుమారుడు మళ్లీ సాధారణ జీవితం గడపగలడని కార్తిక్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై వేడుకుంటున్నారు. ఫోన్ పే 9963146654 నంబర్ లో గానీ, క్యూ ఆర్ కోడ్ ద్వారా గానీ సహాయం అందించి "మా బిడ్డను కాపాడండి... మీ చిన్న సహాయం మా కుమారుడికి కొత్త జీవితం ఇస్తుంది" అంటూ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

---

## కోయగూడెం జడ్పీహై స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్








**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ పంచాయతీలోని కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు పరిశీలించారు. శనివారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామ చంద్రాపురం గ్రామ పంచాయతీ కోయగూడెం లోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు పరిశీలించి పలు వివరాలపై ఆరా తీశారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను కోయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించే ప్రతిపాదన దృష్ట్యా గురుకుల విద్యార్థులకు హాస్టల్ వసతి,అదనపు తరగతి గదుల కల్పన,ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,సోషల్ వెల్ఫేర్ డిసిఓ వెంకటేశ్వర్లు,డిఈ రామ కృష్ణ,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో

# యువతకు ఉపాధి బాట







**25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాకు చెందిన 25 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా,యువజన ఒ క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు టాస్క్ సెంటర్‌లో "ఉద్యోగ సాధన -- ప్రతిభకు అవకాశాల అనుసంధానం" అనే అంశంపై శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు తన ఛాంబర్‌లో ఈనెల 8వ తేదీన వరంగల్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన ములుగు జిల్లా అభ్యర్థులకు ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయని.తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన అవకాశాలు కల్పించడం కోసం ప్రైవేట్ లిమిటెడ్,బహుళజాతి కంపెనీల సహకారంతో త్వరలోనే జిల్లాలో మెగా జాబ్ మేళాను నిర్వహించ దానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఒ క్రీడల అధికారి బి.రామ్ మోహన్,టాస్క్ మేనేజర్ మురళీకృష్ణ,ఇతర శాఖల అధికారులు, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

---

## ఆపదలో అండగా నిలిచేది బీజేపీ

మాట నిలబెట్టుకునే నాయకత్వం



**నర్సంపేట మే 22 (ప్రజా జ్యోతి) :** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచన మేరకు.ఎన్నికల సమయంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం అని ఇచ్చిన మాటను బీజేపీ నిలబెట్టుకుంది.నర్సంపేట మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన స్వర్గస్తులు శ్రీ సంగెపు రాజేంద్రప్రసాద్ దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి, 10,000/- ఆర్థిక సహాయాన్ని వార్డు కౌన్సిలర్ శ్రీమతి జూలూరి రోజా రాణి స్వయంగా,అందించారు. ఇది కేవలం సహాయం కాదు. ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసా.ఒక అన్న లాంటి భరోసా. ఒక కుటుంబ సభ్యుడి బాధ్యత.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తాబేటీ క్రాంతికుమార్, సంగెపు శ్రీను,మొగిలిచర్ల సందీప్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, వార్డ్ యువకులు సంగెపు తేజ, సాయి తరుణ్ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షలో స్టేట్ ర్యాంకు సాధించిన విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థి



**నర్సంపేట మే 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పాలీసెట్ 2026 ప్రవేశ పరీక్షల్లో విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన షేక్ ఫర్మాన్ షా రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావెద్ తెలిపారు. ఈ విద్యార్థి 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించడం జరిగింది. ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఫర్మాన్ షా మాట్లాడుతూ.... కంప్యూటర్ ఇంజనీరింగ్ లో రాణించి భవిష్యత్తులో ఐఏఎస్ కావడం తన లక్ష్యమని తెలిపాడు. తన విజయానికి నిరంతరం కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. షేక్ అర్మాన్ షా స్టేట్ 48వ ర్యాంకు, గౌతమ్ స్టేట్ 350 వ ర్యాంకు సాధించగా, 2000 ర్యాంకు లోపు 12 మంది విద్యార్థులు సాధించినట్లు డైరెక్టర్ జావెద్ గారు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావెద్, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, హై స్కూల్ ఇన్చార్జి హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, సతీష్ కుమార్, రఘుపతి రెడ్డి, బి రవీందర్, వెంకటేశ్వర్లు, నవీన్, ఎల్ రవీందర్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**భీమదేవరపల్లి మే 23 ప్రజాజ్యోతి :** సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. శనివారం మండలంలోని సాయినగర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోట శివకృష్ణ, టీచింగ్ అసోసియేట్ డా. సౌజన్య రైతులకు పంటలలో ఎరువుల యాజమాన్యం, యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, సుస్థిర ఆదాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎల్. పద్మ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ శాఖ సేవలపై వివరించారు. సర్పంచ్ మ్యాకల వెంకన్న మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు శివాజీ, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి..



**నడికూడ, మే 23 (ప్రజాజ్యోతి) :** నడికూడ మండల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆర్.రామకృష్ణకు మాజీ సర్పంచులు వినతిపత్రం అందజేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు, పైప్‌లైన్లు, లైటింగ్, నూతన ట్రాక్టర్లు, ట్యాంకర్లు, డంపింగ్ యార్డులు, గ్రామపంచాయతీ భవనాలు, రైతు వేదికలు వంటి పలు అభివృద్ధి పనులు అప్పులు చేసి చేపట్టామని తెలిపారు. అయితే 2023-24 కాలానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ 15వ ఫైనాన్స్ నిధుల నుంచి వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ముస్త్యాలపల్లి మాజీ సర్పంచ్ బోట్ల సంధ్య రవీందర్, పులిగిల్ల మాజీ సర్పంచ్ సదానందం, కౌకొండ మాజీ సర్పంచ్ రమేష్, సర్వాపురం మాజీ సర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోతులను పట్టించారు... మాట నిలబెట్టుకున్నారు !



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి) :** తమను కౌన్సిలర్లుగా గెలిపిస్తే కోతుల బెడద నివారిస్తామని మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను ప్రజాప్రతినిధులు నిలబెట్టుకున్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో హై స్కూల్ సమీపంలో శనివారం బోనుల సహాయంతో కోతులను పట్టివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య మాట్లాడుతూ కోతులతో మోత్కూర్ మున్సిపల్ ప్రజలు గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాము కోతులను పట్టించడం జరిగిందని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో కోతులను పట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తాము ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తనతో పాటు కౌన్సిలర్లు అందరికీ ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పట్టిన కోతులను సుదూర అటవీ ప్రాంతానికి తరలిస్తామని తెలిపారు. కాగా మున్సిపల్ పాలకవర్గం కోతులను పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపాలిటీ పాలక వర్గానికి, అధికారులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ నుండి రాజన్న గూడెం వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మోత్కూర్ నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ రహదారి పనులు నిలిచి పోవడంతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతలు గుంతలుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకుంటానని ఎన్నికలలో హామీ ఇచ్చి రోడ్డు వేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేసి మోత్కూర్ టు భువనగిరి రూట్ లో నడిచే బస్సులను రాజన్న గూడెం స్టేజి వద్ద ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్టా గౌతం, చిప్పలపల్లి నవీన్, సువ్వి కరుణాకర్, రవి, మహావీర్, కొంగరీ నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, సర్పంచ్ పైళ్ళ నర్సిరెడ్డి, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, అవిశెట్టి కిరణ్, బద్దం నాగార్జున్ రెడ్డి, ముద్దం జయశ్రీ, తండ సత్తయ్య, ఎడ్ల శ్రీను, జినుకల కనకయ్య, యాదగిరి, అర్థ ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి , లక్ష్మయ్య, వెంకటయ్య, నరేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో రెండు పూటలా ఫోటో తీసే విధానం రద్దు చేయాలి



**నాంపల్లి, మే,23(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీలో హాజరు నమోదుకై రెండు పూటలా ఫోటో తీసే విధానం రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఉపాధి హామీ చట్టరక్షణ మండల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 125 రోజుల నుండి 200 రోజులకు పని దినాలను పెంచాలి. నిత్యవసర వస్తువులు ధరలకు అనుకూలంగా రోజు కూలీ రూ. 800 పెంచాలి. ఉపాధి హామీ పనిచేస్తే అనేక రకాలైన ఆంక్షలు కూలీలపై పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ కోట్లాదిమంది ప్రజల పై ఆర్థిక భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ పని కల్పించే పద్ధతులు చర్యలు చేపట్టాలని ,కొత్తగా తెచ్చిన విపిజి రాంజీ బిల్లును వెనక్కి తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కొమ్ము లక్ష్మయ్య, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎధుల్ల సునీత, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిపాక ముత్తిలింగం ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కె.ఈశ్వరయ్య, ఉపాధి కూలీల సంఘం నాయకులు బెల్లి జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మం గారి మఠంకు బయల్దేరిన స్వర్ణకారులు



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి):** శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు అనంతరం దైవ దర్శనం కొరకు శనివారం స్థానిక మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని కడప జిల్లా మైదుకూరు గ్రామంలోని బ్రహ్మం గారి మఠం యాత్రకు స్వర్ణకారులు బయలు దేరారు. మోత్కూరు ప్రాంతంలో బ్రహ్మంగారి గుడి పునర్నిర్మాణం జరపాలని, కాల జ్ఞానం బోధించిన విష్ణు స్వరూపుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటూ యాత్రను ప్రారంభించారు. అధ్యక్షులు అక్కనపల్లి వెంకటాచారి గుడి నిర్మాణానికి అందరూ ఆర్థికంగా సహకారం చేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో ప్రధాన కార్యదర్శి ఎం.జయ ప్రసాద్, కోశాధికారి మోత్కూరు జగన్ , సజ్జనం నాగభూషణం, నరసింహ చారి, మనోహర్, అనిల్, శంకర్, ఆంజనేయులు, నవీన్, మోహనా చారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో మోటర్లు స్టార్టర్లు దగ్ధం



**మోత్కూరు, మే 23 (ప్రజా జ్యోతి):** మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో మోటార్లు, స్టార్టర్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన బరిగెల పుల్లయ్య, హేమలతకు చెందిన వరి పొలం సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంటు మోటర్, స్టాటర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం...సుమారు కిలోమీటర్ దూరంలో ఎవరో ఆకతాయిగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వేగంగా వ్యాపించి పుల్లయ్య, హేమలత పొలం వరకు చేరుకున్నాయి. దీంతో వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్, స్టాటర్, కేబుల్ వైర్ మంటల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. మంటలను గమనించిన స్థానిక రైతులు, గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చారని తెలిపారు.

## నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తుంగతుర్తి సర్పంచ్ సాయిబాబా**



**తుంగతుర్తి, మే 23,(ప్రజా జ్యోతి) :** మారుమూల నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తి లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ.... తుంగతుర్తి ప్రాంతంలోని 11 మండలాలకు కలిపి కేవలం ఒక్కటే అగ్నిమాపక కేంద్రం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ వచ్చేలోపే అనేక కుటుంబాలు ప్రాణ నష్టం, భారీ ఆస్తి నష్టాలను ఎదుర్కొంటున్నాయని, ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రం దూర ప్రాంతంలో ఉండటం వల్ల సంఘటన స్థలానికి చేరుకోవడానికి గంట నుండి రెండు గంటల సమయం పడుతోందని అప్పటికే భారీ నష్టం జరిగిపోతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో నాలుగు గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వాణిజ్య సముదాయాలు మరియు నివాస ప్రాంతాలు విస్తరించాయని,ఈ పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, విద్యార్థుల భద్రత, ఆస్తుల రక్షణ కోసం తుంగతుర్తిలో ప్రత్యేక అగ్నిమాపక కేంద్రం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

## వెలుగు కార్యక్రయంలో షాడో మహిళ సీసీ

**మితిమీరుతున్న కక్ష్య సాధింపు చర్యలు**





**చింతపల్లి మే 23 (ప్రజాజ్యోతి) :** మహిళలకే మాయని మచ్చతెచ్చేలా వ్యవహరిస్తున్న ఇందిరా క్రాంతి (వెలుగు) కార్యాలయంలో సీసీగా విదుకు నిర్వహిస్తున్న నాగమ్మపై మండలంలోని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక మహిళ అధికారి అయివుండి మరో మహిళను ఎంత మనశిక ఇబ్బందులకు గురిచేస్తుందో అర్థమవుతుంది. గత ఎనిమిది ఏళ్లుగా గ్రామంలో ఎలాంటి విబేధాలు లేకుండా మహిళ సంఘాలను సాఫీగా సాగిస్తుంటే ఎనిమిది నెలల క్రితం వచ్చిన సీసీ మాత్రం ఆ క్లస్టర్ లో పనిచేసే విఓఏలకు సుక్కలు చూపిపిస్తున్నట్లు బాధితులు చెప్పుకొచ్చారు. గ్రామసంగంలో నిలవున్న రెండు లక్షల 30 వేల రూపాయల నుండి ఒకలక్ష 50 రూపాయలు విఓఏ మాధవి అప్పుగా తీసుకొని తనకు ఇవ్వాలని సీసీ నాగమ్మ అడిగినట్లు బాధితురాలు మాధవి తెలిపారు. ఆ డబ్బులను తిరిగి ప్రతి నెల చెల్లిస్తానని సీసీ మాధవితో చెప్పడంతో డబ్బుల విషయం ఒప్పుకోలేదు.డబ్బుల విషయంలో చేలరిగిన మంటలు గ్రామం మొత్తం చుట్టుకుంది. దీంతో మాధవిపై కక్ష్య పెంచుకున్న సీసీ గ్రామంలో కొంతమందిని పోగేసుకొని గ్రామస్తులను రెచ్చగొట్టి మాధవిపై లక్షల రూపాయలు సంఘాల డబ్బులు తిన్నట్లు ఆరోపిస్తూ గ్రామస్తులకు విషం నూరిపోసింది.దీంతో గ్రామంలో కొంతమంది కావాలని మాధవిని సోషల్ మీడియాలో,గ్రామంలో ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో అబద్ధపు ప్రచారం జోరుగా చేస్తున్నారని మాధవి కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. తనపై వచ్చిన ఆరోపణలు ఎంక్వేరిలో తెలుతుందని తెలిపింది ఎలాంటి తప్పు చేయనున్న నాపై వస్తున్న ద్రుష్పచారం సీసీ నాగమ్మ కావాలని చేస్తోందని వాపోయింది.సీసీ నాగమ్మపై విసుగొచ్చిన విఓఏ మాధవి ఈ నెల 21న నల్గొండ డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి పిర్యాదు చేసింది.దీంతో ఇంకా కోపంతో ఊగిపోయిన సీసీ నాగమ్మ శుక్రవారం పి.కె మల్లెపల్లి గ్రామంలో కొంతమంది మహిళను పొగుచేసి నా మీద పిర్యాదు చేసింది మీరు కూడా ఆమె మీద పిర్యాదు చేయాలని వుసుకొల్పడంతో ఏకంగా కొంతమంది కావాలని శనివారం డిఆర్డిఏ కార్యాలయానికి బయలు దేరినట్లు బాధితురాలు తెలిపింది.ఇదిలా ఉంటె సీసీ నాగమ్మ నాంపల్లి మండలంలోనే దాదాపు 10 సంవత్సరాలకు పైగా పని చేసింది.ఇమే ఎక్కడ అడుగు పెడితే అక్కడ భూకంపం సృష్టించడం ఈమెకు వెన్నతో పెట్టిన విద్య.అక్కడ ఓ మండల అధికారి అండదండలతో ఇమే ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది.నాంపల్లి మండలంలో పనిచేసే సమయంలో ఈమెకు ఎవరు నచ్చకపోయిన,చేతివాటానికి సరిగ్గా సహరించకపోయిన వాళ్ళను టార్గెట్ చేస్తూ ఇలానే గ్రామంలో లేనిపోని ఆరోపణలు చేస్తూ గ్రామస్తుల సమక్షంలో తొలగించినట్లు తెలుస్తోంది.ఇలా చిట్టంపాహాడు,మల్లపురాజుపల్లి గ్రామాల్లో ముగ్గురి చొప్పున,తిర్మలగిరి,మరి కొన్ని గ్రామాల్లో ఇద్దరిని ఒక్కరిని మారుస్తూ షాడో మహిళ అధిఅరిగా బిరుదు పొందినట్లు నాంపల్లి మండలంలో జోరుగా ప్రచారం జరుగుతోంది.దీంతోపాటు రాందాస్ తండాలో ఎస్సి,ఎస్టీ సప్లాన్ నుండి వచ్చిన 5లక్షల రూపాయలు విఓఏ పేరుతో స్వాహ చేసినట్లు సమాచారం.దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాందాస్ తండా విఓఏ ఏకంగా గ్రామంలో లేకుండా హైదరాబాద్ బాట పట్టినట్లు సమాచారం.ఇక నాంపల్లి నుండి చింతపల్లికి బదిలీపై వచ్చిన సీసీ నాగమ్మ రెగ్లర్ పోస్టింగ్ పెద్దవూర మండలం కాగా నానా తంటాలు పడి నాకు చింతపల్లి మండలమే కావాలని ఇమే చేయని పైరవి లేనట్లు నాంపల్లి మండలంలో జోరుగా ప్రచారం జరుగుతోంది.ఆమె కోరిక మేరగా ప్రస్తుతం చింతపల్లి మండలానికి ఇంచార్జి సీసీ గా విధులు నిర్వహిస్తూ ఆమె క్లస్టర్ లో పని చేసే కొంతమంది మహిళ విఓఏలకు సీటుకింద బాంబుల మారింది.ఇమే ఇలానే విఓఏ ఇబ్బందులకు గురిచేస్తే ఎస్సి కమిషనర్ కి పిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

## మదర్ డెయిరీ సహకారంతో రైతులకు ఉచితంగా జొన్నల పంపిణీ



**మోత్కూరు, మే 23 (ప్రజాజ్యోతి) :** మోత్కూరు మండలం పాలడుగు గ్రామ శివ శంకర్ పాల ఉత్పత్తి దారుల సంఘం (మదర్ డైరీ)వారి ఆధ్వర్యంలో శనివారం పాడి రైతులకు ఉచిత జొన్నలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ ఛైర్మెన్ ఎడ్ల భగవంతు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి పెండింగ్లో ఉన్న రైతుల బకాయి బిల్లులను నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు వారి సహకారంతో బిల్లులను చెల్లిస్తూ, పాడి రైతుల అభివృద్ధి కొరకు బిజినెస్ ఒప్పందాలు జరిగాయని తెలిపారు. అందులో భాగంగానే ఈ నెలలో 7 బకాయి బిల్లులను చెల్లించి, మిగతా రావాల్సిన బిల్లులు ఈ నెల చివరి వరకు చెల్లిస్తారని తెలియజేశారు. పాల ఉత్పత్తిలో రైతులను బలోపేతం చేయుటకు గేదె పాలు కిలో వెన్నకు 806 నుండి 836 రూపాయలకు, ఆవు పాల ఘన పదార్థాలకు 303 నుండి 313 రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ లెక్కల్లో పాతరేట్లకు లీటర్ పాలకు రూ.1.50 పైసలు పెంచడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో డెయిరీ రైతుల ఎదుగుదల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక గేదెను మధ్య వర్తిత్వం లేకుండా నేరుగా రైతుకు అందజేయుటకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నట్లు సంస్థ పెద్దల నుంచి సమాచారం ఉందని చెప్పారు. రైతులందరూ మదర్ డైరీలో పాలు పోసి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ముప్పిడి శ్రీను, చెలగొల్ల మచ్చగిరి, మర్రిపెల్లి యాదయ్య, బరిగెల శేఖర్, దుడ్డు వెంకన్న, ముక్కామల శ్రీశైలం, ముక్కాల రాములు, కొంగరి బాలరాజు, మర్రిపెల్లి లక్ష్మమ్మ, సంఘ సెక్రటరీ ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి గ్రూప్‌లో రూ.4.60 లక్షల రుణం గల్లంతు

**- లోను 10 లక్షల మాయం**

**- లీడర్లపై సభ్యుల ఆగ్రహం.. ఇంటి ముందు ధర్నా**





**కోదాడ టౌన్, మే 23 (ప్రజా జ్యోతి) :** శ్రీ మణికంఠ సమభావన సంఘం పరిధిలోని శ్రీనిధి గ్రూప్‌లో రుణ నగదు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రూప్‌కు మంజూరైన రుణంలో రూ.4.60 లక్షలు గల్లంతయ్యాయని ఆరోపిస్తూ సభ్యులు శనివారం కోదాడ పట్టణం లోని ఆజాద్‌నగర్‌లో నిరసనకు దిగారు. మొదటి లీడర్ ఇంటి ముందు టెంట్ వేసి ధర్నా నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.గ్రూప్ సభ్యుల కథనం ప్రకారం.. శ్రీనిధి గ్రూప్‌లో మొత్తం 10 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. సంఘం ద్వారా రుణం మంజూరుకాగా, అందులో మొదటి లీడర్ తమ్మిశెట్టి బుజ్జి రూ.4.60 లక్షలు వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుందని సభ్యులు ఆరోపించారు. రెండవ లీడర్ కూడా ఈ వ్యవహారంలో భాగస్వామిగా ఉన్నారని తెలిపారు. అలాగే ద్వాక్రాలోను 10 లక్షలు రుణానికి సంబంధించిన వాయిదాలు మాత్రం సభ్యులపై పడటంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "డబ్బులు మాకు ఇవ్వకుండా మోసం చేశారు.. ఇప్పుడు బ్యాంకు వాయిదాల కోసం ఒత్తిడి తెస్తోంది" అంటూ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో బాధిత మహిళలు శనివారం ఉదయం నుంచే ఆజాద్‌నగర్‌లోని లీడర్ ఇంటి ముందు టెంట్ వేసి ధర్నా చేపట్టారు. "మా డబ్బులు మాకు ఇవ్వాలి", "బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అంటూ నినాదాలు చేశారు. అధికారుల జోక్యంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికులు స్పందిస్తూ మహిళా సంఘాల పేరుతో తీసుకునే రుణాలు పారదర్శకంగా వినియోగించకపోతే ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి





**భువనగిరి, మే 23 (ప్రజాజ్యోతి) :**

యాదాద్రి పర్యట నకు పలు అభివృద్ధి,కార్యక్రమాల శంకుస్థాపన కొరకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు, ఎను ముల రేవంత్ రెడ్డిని, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ముఖ్యమంత్రికి బస్వపూర్ రిజర్వాయర్‌లో బిఎన్ తిమ్మాపురం, గ్రామ పంట భూములతో పాటు స్థిర నివాసాలైన, ఇండ్లను సైతం కోల్పోయి, సర్వస్వం కోల్పోతు న్నామని, తెలుపుతూ, మా ఊరి ప్రజలకు, రావలసిన ఇండ్ల నష్ట పరిహారం మరియు ఆర్ఆండ్ఆర్ కాలనీ అభివృద్ధి నిధులు, 134 కోట్లుమంజూరు చేస్తే, మాకు కేటాయించిన ఆర్ఆండ్ఆర్ కాలనిలో పూర్తి స్థాయి లో ఇండ్లను నిర్మించు కుంటామని, మరియు ఆర్, అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు కూడా పూర్తవు తాయని ముఖ్య మంత్రి కి వివరించారు. అదే విధంగా, నూతన ఆర్ఆండ్ఆర్ కాలనిలో కూడా మౌలిక వసతులు రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, స్కూల్ బిల్డింగ్ నిర్మాణాలు అన్ని ఏర్పాట్లు చేసి, కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో తిమ్మాపురం నష్ట పరిహారం విడుదల చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి నష్టపరిహారాన్ని త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మరియు నిరంతరం బిఎన్ తిమ్మా పురం నష్టపరిహారనికై అహర్నిశలు కృషి చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కి బిఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.

## రైతుల హరిగోసలు చూడండి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్**



**ఆలేరు మే 23 ప్రజా జ్యోతి :** ఐకెపి సెంటర్ల వద్ద దాదాపు రెండు నెలలు కావస్తున్న రైతుల యొక్క పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తూ రైతులను అరిగోసలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో రైతుల కల్లాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిరసన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేష్, డైరెక్టర్ ఆరె మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, రాజబోయిన కొండల్, రఘుపతి రెడ్డి, వార్డు సభ్యులు మల్లేష్ ,సంపత్, వెంకటేష్, భాస్కర్, పరమేష్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని

# ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి

### – ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని విజ్ఞప్తి



**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి ) మే 23**
ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని ౹ాణూఖ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ నేతృత్వంలో విద్యార్థి నాయకులు కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ కారణంగా పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లితండ్రుల పై భారం పడుతుందన్నారు. ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలుకు పాల్పడుతున్న విద్యాసంస్థలను అరికట్టాలని విన్నవించారు. అందుకు గాను ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసేలా చొరవ చూడాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

### పెంటాఖుర్దు జిల్లా పరిషత్

## ఉన్నత పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు

**ప్రజా జ్యోతి బోధన్. మే. 23..**
నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటఖుర్ద్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పాఠశాల ప్రాంగణాన్ని కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం సేవించడానికి ఉపయోగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అలాగే బీరు సీసాలను పగులగొట్టి పాఠశాల ఆవరణను అపరిశుభ్రంగా మార్చుతున్నారని ఆరోపిస్తున్నారు.విద్యార్థులు చదువుకునే ప్రదేశాన్ని ఇష్టానుసారంగా వాడుకోవడం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే చిన్నారులు పగిలిన గాజు ముక్కల మధ్య నడవాల్సి వస్తోందని చెప్పారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు మరియు




పాఠశాల సిబ్బంది సంబంధిత అధికారులను వెంటనే స్పందించి పాఠశాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రాత్రి సమయంలో పర్యవేక్షణ పెంచడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అవసరమైతే పోలీసు గస్తీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు మరియు పోలీసు శాఖ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నరు.

# చలో ఇంద్ర పార్క్ వాల్ పోస్టర్ విడుదల

**రామారెడ్డి మే 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం కన్నాపూర్ తాండ లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.చేవెళ్ల ఎస్సీ , ఎస్టీ డిక్లరేషన్ అమలు కై నంగారా భేరి మహాధర్నా విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్లను రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా లో విడుదల చేసిన జిల్లా కార్యదర్శి కాట్రోత్ గోవింద నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు రుత్తావాన్, మోహన్ నాయక్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలపడం జరిగింది. రాష్ట్రంలో అత్యధికంగా బంజారా ప్రజలు కాంగ్రెస్ కు ఓటేసి అధికారంలోకి తేవడానికి ముఖ్య పాత్ర పోషించినారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం,అలాగే బంజారా జాతి సమాజానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం , సేవలాల్ కార్పొరేషన్ చైర్మన్ ను ప్రకటించకపోవడం,ఎస్టి కమిషన్ వేరు చేయాలని వినతులు ఇవ్వడం జరిగిందని వారు



పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం సమస్యలను గుర్తించి పరిష్కరించాలని చెప్పేసి పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండలం , కన్నాపూర్ తాండ సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ , ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ సర్మాన్ నాయక్ , కేతవ శ్రీనివాస్ నాయక్ , పరశురాం నాయక్ , సరోజ బాయ్ , మమతా బాయ్ సరోజా బాయ్ , తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక వారోత్సవాల్లో

## భాగంగా “బ్రాండ్ కిట్ పోస్టర్” విడుదల

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “పర్యాటక వారోత్సవాలు” (టూరిజం వీక్) కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా కామారెడ్డి కలెక్టరేట్‌లో “బ్రాండ్ కిట్ పోస్టర్ రిలీజ్” కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,తమ ఛాంబర్‌లో పర్యాటక బ్రాండ్ కిట్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్థానిక పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు



జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి ఆర్డిఓ) దామోదర్ రెడ్డి, పిడి మెప్మ శ్రీధర్, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా యువజన ,క్రీడల శాఖ అధికారి (ఎఫ్ఏసి) ఆ జిల్లా పర్యాటక అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్లకు సంబంధించి అవసరమైన నిల్వ స్థలాల లభ్యత, కొనుగోలు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం త్వరితగతిన తరలింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తిస్థాయిలో అందేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# సమస్యల సుడిగుండంలో సామాన్యుడు

- ఆకాశాన్నంటుతున్న ధరలతో జీవితం ధమాల్
- బతుకు జీవన బండిని ముందుకు లాగడంలో సవాల్
- సంపాదన కన్నా ఖర్చులే అధికం
- నెల తిరిగే సరికి అప్పుల కుప్పలు
- జీవితంలో కనే కలల కన్నా కన్నీళ్లే అధికం

**ఏర్గట్ల,ప్రజాజ్యోతి,మే23:**
దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టేస్తున్నాయి. ఒకవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమవుతుండగా, మరోవైపు గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకడంతో గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు.ఉద్యోగాలు లేక యువత ఆందోళన చెందుతుండగా, రైతులు పెట్టుబడి భారంతో నష్టాల్లో కూరుకుపోతున్నారు. కూలీ పనులు సరిగా దొరకక పేద కుటుంబాలు రోజువారీ ఖర్చులు కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. విద్య, వైద్యం, విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు పెరగడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న ధరల ప్రభావం వల్ల ప్రజలకు ఆశించిన ఉపశమనం కలగడం లేదు. “సంపాదన కంటే ఖర్చులే ఎక్కువయ్యాయి” అంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల తిరిగేసరికి పొదుపు మాట దేవుడెరుగు అప్పులు కుప్పలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బతుకులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలా తయారయ్యాయని వాపోతున్నారు. ఇలా ధరలు పెరిగితే జీవితంలో నిరాశ తప్ప భవిష్యత్తుపై భరోసా,ఆశ ఉండబోదని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ప్రజల ప్రధాన డిమాండ్ ధరల నియంత్రణ, ఉపాధి అవకాశాల పెంపు, సామాన్యులకు భరోసా కలిగించే చర్యలు తీసుకోవడమే. సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న సామాన్యుడికి ప్రభుత్వం తక్షణ ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# అవుదూడ మేక పాలు తాగడం విచిత్రం

### – బ్రహ్మంగారు కాలజ్ఞానం గుర్తు చేస్తున్న ఘటన

**బాన్సువాడ ఆర్‌సి, మే 23, ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం ఒక విచిత్ర ఘటన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామానికి చెందిన ఓ గొర్ల కాపరి తన మేకలతో పాటు ఒక ఆవు దూడను కూడా పెంచుకుంటున్నాడు. ప్రతిరోజులాగే శనివారం ఉదయం మేకలను మేపడానికి తీసుకెళ్లిన సమయంలో, మేక పిల్లలతో కలిసి ఆ ఆవు దూడ కూడా మేక పాలు తాగడం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా గుమికూడారు. ఈ ఘటనపై గ్రామస్తులు తమదైన రీతిలో స్పందిస్తూ, బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లుగా కాలం మారుతున్న కొద్దీ విచిత్ర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని



చర్చించుకున్నారు. చిన్ననాటి నుంచి మేకల మధ్య పెరగడం వల్ల దూడకు అలాంటి అలవాటు ఏర్పడి ఉండవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

### బొప్పాపూర్‌లో

## యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ



**రుద్రూర్,మే 23(ప్రజా జ్యోతి) :**
కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలో యువతకు శనివారం క్రికెట్ కిట్లను అందజేశారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెరగడానికి క్రీడలు దోహదపడతాయని కటిక రామరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం ప్రశాంత్ గౌడ్,కటిక రామ్ రాజు,ఆలపాటి హరికృష్ణ,రాజా వరప్రసాద్, దావోజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పాలిసెట్ ఫలితాల్లో తెలంగాణ

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సిరికొండ ( ప్రజా జ్యోతి ) మే 23**
సిరికొండ మండలం కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు పాలిసెట్ -2026





ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు ప్రిన్సిపల్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలకు చెందిన విద్యార్థులు. గాండ్ల అభిజ్ఞ ఎంపీసీ విభాగంలో 7408, ర్యాంకు సాధించగా గోగు కార్తిక ఎం బైపిసి 3925, ఎంపీసీలో 9583, సాధించారని,ప్రిన్సిపల్ రాకేష్ రెడ్డి తెలిపారు అలాగే ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు భవిష్యత్తులో మరింత ఉన్నంత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

# పాట్రన్ మెంబర్‌గా డాక్టర్ జైపాల్ రెడ్డి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సన్మానం – వైస్ పాట్రన్ సభ్యత్వం పొందిన సదాశివ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రతిష్ఠాత్మక స్వచ్ఛంద సేవా సంస్థ “ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ”లో స్థానిక ఆర్.కె. విద్యాసంస్థల సీఈఓ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి పాట్రన్ మెంబర్‌గా (రూ. 25,000 సభ్యత్వం) చేరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డాక్టర్ జైపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు. అదేవిధంగా ఎం. సదాశివ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీలో వైస్ పాట్రన్ సభ్యత్వం (రూ. 12,000) స్వీకరించగా, కలెక్టర్ వారికి మెమెంటోను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్న డాక్టర్ జైపాల్ రెడ్డి వంటి వ్యక్తులు రెడ్ క్రాస్ వంటి అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సేవా సంస్థలో సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలోని యువత తమ విలువైన సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకుని





సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యువత, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సేవలందించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలోని ప్రముఖులు, యువత, విద్యార్థులు కూడా రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకొని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఎల్బి గిరి, రెడ్ క్రాస్ నోడల్ అధికారి శశికుమార్, డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, మర్రి సదాశివ రెడ్డి, దత్తాద్రి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,

# ఉపాధి హామీ పనులపై ఆకస్మిక తనిఖీ

- – ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించబోము
- – కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి



**కామారెడ్డి రూరల్ 23 మే ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, పనుల నాణ్యత, పురోగతి, కార్మికుల హాజరు, మస్టర్ రోల్స్, నిర్మాణ సామగ్రి వినియోగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన ఎంపీడీవో, పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు త్వరితగతిన గృహాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అందువల్ల పనుల్లో నిర్లక్ష్యం, నాణ్యత లోపం ఏమాత్రం ఉండకూడదని హెచ్చరించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యమైన సామగ్రిని మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించబడాలని పేర్కొన్నారు.అనంతరం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించిన ఎంపీడీవో హెప్సీబా రాణి, కార్మికుల హాజరు నమోదు, పనుల



అమలు విధానం, కూలీలకు అందుతున్న సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పనికి వచ్చిన ప్రతి కార్మికుడికి న్యాయమైన వేతనం సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని, చెరువుల పూడికతీత, రహదారుల అభివృద్ధి, పచ్చదనం పెంపు వంటి పనులు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎంపీడీవో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సంగీత గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ అధ్యక్షునికి ఘన సన్మానం



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 23 :** మెదక్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం అయినా మందుగుల గంగాధర్ ను శాలవాలతో మెదక్ నియోజకవర్గం ఏమ్మెల్యే కార్యాలయంలో శనివారం సన్మానించారు.రాష్ట్రలి లిఅధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర నాయకులు హన్మంతరావు, మెదక్ ఏమ్మెల్యే రోహిత్ , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసనగారి నాగరాజు,మెదక్ టౌన్ మాజీ ఏస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్ ,మంగళి సంగమేష్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బర్దిపూర్ ఉప సర్పంచ్ ఇస్తారీ శంకరయ్య,నిలకంటి సుదర్శనం టేక్మాల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కోర్పుల రత్నయ్య ,మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## పేద కుటుంబానికి
# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆర్థికసాయం



**చేర్యాల మే23(ప్రజాజ్యోతి):** జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. దుల్మిట్ట మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన దూలం మల్లేష్ గౌడ్ కి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మల్లేష్ గౌడ్,తగిన సహాయం చేయాలని ప్రతాప్ రెడ్డిని అభ్యర్థించాడు.బాధిత కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన వెంటనే స్పందించి,తన వ్యక్తిగత నిధుల నుండి రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో అవసరాల్లో ఉన్న ఏ పేద కుటుంబానికైనా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం,లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మీ, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ అడ్మిషన్ల పోస్టర్ విడుదల




**కొండపాక మే 23 (ప్రజా జ్యోతి):** ఈ నేల 25 నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ ఐటీఐ అడ్మిషన్ల వాల్ పోస్టర్‌ను గజ్వేల్ ఆర్డీవో శ్రీమతి చంద్రకళ విడుదల చేశారు. ఈ సందర్భంగా కూకునూర్ పల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ డి. వెంకటరమణ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాలలో ఉచిత అడ్మిషన్ రిజిస్ట్రేషన్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం ఐటీఐ విద్యార్థులకు ఉచిత యూనిఫారంతో పాటు నెలకు రూ.2,000 స్టైపెండ్ అందించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫోటో, ఫోన్ నెంబర్, ఇ-మెయిల్ ఐడీతో స్థానిక కేంద్రాలను సంప్రదించి, ఈ ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సబ్సిడీ పై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**మిరుదొడ్డి , మే 23, (ప్రజాజ్యోతి):** అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు (జనుము) 50 శాతం సబ్సిడీపై శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల వినియోగం వల్ల నేల సారం పెరిగి, భూమి ఉత్పాదకత మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు ఈ విత్తనాలను వినియోగించి సాగులో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్, డైరెక్టర్లు, ఆగ్రోస్ నిర్వాహకులు గౌరీశం, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## లారీల కోసం రాజీవ్
# రహదారిపై రైతుల ఆందోళన

**కొండపాక మే 23 (ప్రజా జ్యోతి ):** లారీల జాప్యంతో ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే లారీలను పంపించాలనే డిమాండ్ చేస్తూ కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన పలువురు రైతులు దుద్దెడ శివారులోనే టోల్ గేటు వద్ద రాజీవ్ రహదారిపై శనివారం ఆందోళన చేపట్టారు. లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాలన్నీ రోడ్లపైనే ఉంటున్నాయని దాంతో ఇబ్బందుల గురవుతున్నామని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకొని వారికి నచ్చచెప్పి లారీలను పంపించే ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

# చిన్న నాటి మిత్రుని కుటుంబానికి అండ
## - రూ.34వేల ఆర్థిక సాయం అందించిన మిత్రులు

**నంగునూరు, మే 23(ప్రజా జ్యోతి):-** నంగునూరు మండలం రాంపూర్ లో ఇటీవల గుండె పోటుతో మరణించిన కూరపాటి గోపి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. అతనితో కలిసి చదువుకున్న మిత్రులు శనివారం రూ.34 వేల ఆర్థిక సహాయాన్ని రాంపూర్ సర్పంచి గోక మహిపాల్ రెడ్డి సమక్షంలో అందజేశారు. వారం కిందట కూరపాటి గోపి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. అతనికి భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు. అతనితో పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులు ఈ విషయం తెలుసుకుని శనివారం రాంపూర్ లోని గోపి కుటుంబాన్ని పరామర్శించారు. మిత్రుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచి గోక మహిపాల్ రెడ్డి సమక్షంలో రూ.34 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేపాక రవీందర్ రెడ్డి, రంగు రమేశ్, బసవరాజు రాములు, గంగుల రవి, సామంతుల కనకరాజు, గోక రాంరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు అకాల మరణం వార్తలో నిజం లేదు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 23 :** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూర్ గ్రామంలో వెంకటాపురం శంకరయ్య అనే రైతు అకాల మరణం అనే వార్తను పలు పత్రికలు ప్రచురించిన దృశ్య ఆ వార్తలో కొన్ని పత్రికలు నిజాన్ని వక్రీకరించి రాసినట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు అకాల మరణం పట్ల కుల్చారం మండల తహసీల్దార్ (ఎం ఆర్వో ) నివేదిక ప్రకారం, సంబంధిత రైతు గుండెపోటుతోనే మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు కూడా ఇదే విషయాన్ని తెలియ జేసినట్లు నివేదికలో పేర్కొనబడినది. సంబంధిత రైతు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం నిర్ణయించిన సీరియల్ విధానం ప్రకారమే కొనసాగుతున్నది.అయితే కొన్ని దినపత్రికలలో ధాన్యం కొనుగోలు సమస్యల కారణంగానే రైతు మృతి చెందినట్లు ప్రచురించబడిన వార్త అవాస్తవమని తెలియ జేయడమైనది. దీనిని ధాన్యం కొనుగోళ్ల సమస్యలతో ముడిపెట్టి ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని స్పష్టం చేయడమైనది.మెదక్ జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడగా, 30,210 మంది రైతుల ఖాతాల్లో రూ.336.65 కోట్లను నేరుగా జమ చేయడం పూర్తయింది.నిరంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షలు నిర్వహిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కొనుగోలు కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నరు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కావున రైతులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.

# బెల్ట్ షాపులపై కొమురవెల్లి గ్రామపంచాయతీ కఠిన నిర్ణయం



- నిబంధనలు ఉల్లంఘిస్తే లక్ష రూపాయల జరిమానా
- యువత భవిష్యత్తు, మహిళల భద్రత కోసమే నిర్ణయం

**కొమురవెల్లి, మే 23 (ప్రజా జ్యోతి):-** గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ కొమురవెల్లి గ్రామపంచాయతీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారు వెంటనే వాటిని మూసివేయాలని గ్రామపంచాయతీ హెచ్చరించింది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన వ్యక్తులకు లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు గ్రామపంచాయతీ ప్రకటించింది. గ్రామంలో శాంతి భద్రతలు పరిరక్షించడం, యువత భవిష్యత్తును కాపాడడం, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో మద్యం అక్రమ విక్రయాల కారణంగా కుటుంబాల్లో కలహాలు పెరగడం, యువత చెడు అలవాట్లకు గురవడం వంటి సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సర్పంచ్ గొల్లపల్లి పద్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్డు
# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి



**గజ్వేల్ మే 23 (ప్రజా జ్యోతి):** రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులను




ఆదేశించారు.శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ చంద్రకళ తో కలసి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజినల్ రింగ్ రోడ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ పెద్ద ప్రాజెక్టును మన జిల్లాలో రాయపోల్,వర్గల్, మర్కుక్,గజ్వేల్,జగదేవ్ పూర్ మండలాల ద్వారా వెళ్తుందని భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ చేయాలని రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వారికి వివరించాలి.ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి నష్టపరిహారం అందిన తర్వాత వారి నుండి భూమి రెవెన్యూ అధికారులు అధీనంలోకి తీసుకోవాలి.ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూ సేకరణ పూర్తి చేసిన నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం వారికి అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రకళ తహసిల్దార్ నిర్మల తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం
## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ మే 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 1 కోటి 11 లక్షల మంది కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నరు కార్మికుల కనీస వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి రానునది కనీస వేతనాలు పెంచిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకాన్ని గజ్వేల్ పట్టణంలో నిర్వహించడం జరిగింది.

# పెద్దమ్మ తల్లి దయతో అందరూ బాగుండాలి

- పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు
- వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్, మే 23(ప్రజా జ్యోతి):-** పెద్దమ్మ తల్లి దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో నిర్వహించిన పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం పదివేల రూపాయల విరాళాలు అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అమ్మవారి దయతో అందరూ బాగుండా లన్నారు దేవాలయాలు మన సంస్కృతి సాంప్ర దాయాలను సూచిస్తాయన్నారు ఈ కార్యక్రమంలో రాంపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల
# ఏర్పాటుకు 2 లక్షల విరాళం



**నంగునూరు,మే 23 (ప్రజా జ్యోతి):-** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి , మధిర గ్రామం భాషయి గూడెం గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అభ్యర్థన మేరకు తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన బెజగం నర్మద రవీంద్ర ప్రసాద్ , శనివారం నాడు 2 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన బెజగాం నర్మదా రవీంద్ర ప్రసాద్ కి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి , చల్లారం రమేష్ రెడ్డి, జింకల కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్
# రావును కలిసిన మరాఠీ కృష్ణమూర్తి

**గజ్వేల్, మే 23 (ప్రజా జ్యోతి):**



మెదక్ ఎంపీ రఘునందన్ రావును తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి గజ్వేల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఎంప్లాయిస్, ఆర్టిజన్ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పనిచేయాలని సూచించారు.కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కనీస వేతనాలు పెంచిందని ఎంపీ పేర్కొన్నారు. వారి తో పాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**చిన్నకోడూరు, మే23, (ప్రజాజ్యోతి):-** కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కనీస వేతనాల పెంపు కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపిందన్నారు.కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రమైన చిన్నకోడూరులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# "వికారాబాద్ నుంచే మరో ఉద్యమం"

## ప్రభుత్వంపై డా.మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు

**వికారాబాద్ ప్రతినిధి, మే 23(ప్రజా జ్యోతి):** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వికారాబాద్ జిల్లాకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ, ఇక్కడి నుంచే మరో పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. జిల్లాలో సీఎం, అసెంబ్లీ స్పీకర్ ఉన్నప్పటికీ ప్రజలకు ప్రయోజనం కలగలేదని ఆయన విమర్శించారు. "మా జిల్లాకు మేలు జరుగుతుందని ఆశించాం, కానీ రెండున్నరేళ్లుగా ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తి కాలేదని, మిగిలిన 10 శాతం పనులు పూర్తిచేస్తే ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా వికారాబాద్‌కు నీరు రావడం అసాధ్యమని అన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, మిగతా మూడు నియోజకవర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారని సీఎం పై విమర్శలు చేశారు. నారాయణపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు తెస్తామని చెప్పి మాట నిలబెట్టుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి దారుణంగా ఉందని, వికారాబాద్ జిల్లాలో ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్ స్పందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, వికారాబాద్ రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. కాంగ్రెస్ నేతలు జిల్లాలో భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ, త్రాగునీటి సమస్య కూడా తీవ్రమైందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనను తీవ్రంగా విమర్శిస్తూ, ఆయనను "అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రి"గా అభివర్ణించారు. మరోవైపు, మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఉత్తమ ముఖ్యమంత్రిగా గుర్తుంచుకుంటారని అన్నారు. చివరగా, వికారాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్లోని పలు సమస్యలపై శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి ఉప్పల్ డివిజన్లోని సమస్యలపై చర్చించి బి ఆర్ ఎస్ నాయకులు బింగి భరత్ గౌడ్ ,పంగ మహేందర్ రెడ్డి ల తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ నగర్‌లో ఐవిఏ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ క్లినిక్ ప్రారంభం

- ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆకాంక్ష
- మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం





**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి) :** మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెం.1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐవి ఏ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ క్లినిక్‌ను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్ వైద్యులు డాక్టర్ మనోహర్ ముద్దం నరసింహ యాదవ్‌ని శాలువాతో సన్మానించారు.అనంతరం ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ క్లినిక్ ప్రారంభించడం అభినందనీయ మని తెలిపారు. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి రావడం ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.క్లినిక్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్, సుధాకర్, వెంకట్, రోజి సీమోను, మహేష్, శంకర్, మట్టి శీను, రాజు గౌడ్, పోచయ్య, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# బేగంపేట్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడంపై ఉద్యోగులకు అవగాహన



**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి) :** పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మలక్‌జిగిరి ట్రాఫిక్-I డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రసూల్‌పురా, ఎస్‌పీ రోడ్డులో ఉన్న అశోక్ మై హోమ్ ఛాంబర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సత్వెన్ (సత్యం వెంచర్ ఇంజనీరింగ్ సర్వీసెస్) సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు హాజరయ్యారు.కార్యక్రమంలో తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, హీరో కార్ప్ మేనేజర్ సాదిక్ సాగర్ సమన్వయంతో పాల్గొన్న వారికి ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.రోడ్డు భద్రతకు సంబంధించిన పలు అంశాలపై వివరించిన అధికారులు హెల్మెట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకుండా చూడడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్లు ఉపయోగించకపోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు.అదేవిధంగా బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు అలవరుచుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎ. అశోక్ రెడ్డి, ఆర్ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి





## పరిగి పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

**పరిగి, మే 23 (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పండుగ సందర్భంగా పరిగి పోలీస్ స్టేషన్‌లో శనివారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పరిగి డీఎస్పీ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, సీఐ కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో, సామరస్య భావంతో జరుపుకోవాలని సూచించారు. ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకుంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండుగలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాలని కోరారు. అనంతరం మీర్ మహేమూద్ అలీ మాట్లాడుతూ పరిగి పట్టణంలో ఇప్పటివరకు అన్ని పండుగలను ప్రజలు సోదరభావంతో కలిసి జరుపుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యత, పరస్పర గౌరవంతో ప్రతి పండుగను శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశం అనంతరం మీర్ మహేమూద్ అలీ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కొండల్ రెడ్డి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్ఐ మోహనకృష్ణ, దోమ ఎస్ఐ వసంత్ జాదవ్, కుల్కచర్ల ఎస్ఐ రమేశ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, నయీమ్ తోపాటు వివిధ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న ఇంస్టాగ్రామ్ చాటింగ్స్

**అబ్దుల్లాపూర్ మెట్టు మే23 (ప్రజాజ్యోతి) :** ఇంస్టాగ్రామ్ బహుశా ఈ యాప్ గురించి తెలియని వారు ఉండరంటే అతిశేయోక్తి కాదేమో,నేడు పండు ముసలి నుండి చిన్నారుల వరకు తమ టాలెంట్ నిరూపించుకోవడానికి ఇంస్టాగ్రామ్ అనే యాప్ ను వేదికగా చేసుకుంటున్నారు. మరికొందరు సమాజంలో నెలకొంటున్నా సమస్యలను అందరి దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ యాప్ ను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు,కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్లుగా( కత్తితో కూరగాయలు తరగవచ్చు, అదే కత్తితో తలలు కూడా నరికి వేయవచ్చు) నేడు కొందరు ఇంస్టాగ్రామ్ ను దుర్వినియోగం చేస్తూ కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నారు.గుట్టుగా కాపురాలు చేసుకుంటున్నా కుటుంబాల్లో ఆరని మంటలు పెడుతున్నారని ఆరోపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో తాజాగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కాలనీలో నివసిస్తున్న గృహిణి తన ఇంస్టాగ్రామ్‌లో అమ్మాయి పేరుతో ఉన్న అకౌంట్‌ను ఫాలో కావడం జరిగింది.అదే కాలనీకి చెందిన కొందరు గృహిణులు,మరికొందరు విద్యార్థినిలు మన కాలనీకి చెందిన చాలామంది ఫాలోవర్స్ ఉన్నారనే ధీమాతో అమ్మాయి పేరుతో ఉన్న అకౌంట్‌ను ఫాలో అయ్యారు. అదే కాలనీలో నివసిస్తున్న మరో గృహిణి కూడా యువతి పేరుతో ఉన్న అకౌంట్ ఫాలో అవుతుంది.ఈ క్రమంలో సదరు గృహిణికి అమ్మాయి పేరుతో ఉన్న ఇంస్టాగ్రామ్ నుండి అసభ్యకరమైన మెసేజ్ లు వచ్చాయి.అదే కాలనీకి చెందిన మరో ఇద్దరూ గృహిణులను కించపరిచేలా అసభ్యకరంగా మెసేజ్ లు పెట్టడం జరిగింది.సదరు గృహిణిలు వచ్చిన మెసేజ్ లను చూసి అమ్మాయి పేరుతో ఉన్న అకౌంట్ నుండి ఇలాంటి అసభ్యకరమైన సందేశాలు రావడం ఏంటని నోరు వెళ్ళబెట్టారు. నిజంగా ఈ ఎకౌంటు అమ్మాయిదా లేక అమ్మాయి పేరుతో అబ్బాయిలు చాటింగ్ చేస్తున్నారా అనే అనుమానాలు బలపడ్డాయి.ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు కొందరు కుటుంబం పరువు బజారున పడుతుందని భయపడి మిన్న కుండి పోతున్నారు.మరి కొందరు మాత్రం ధైర్యంగా తమకు జరిగిన అవమానాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు కొందరు భర్తలు ఇలాంటివి కొందరు ఆకతాయిలు చేస్తున్న పనిగా భావించి తేలికగా తీసుకుంటున్నా, మరికొంతమంది భర్తలు వారి మనసులో ఈ అనుమానపు బీజాలు బలంగా నాటుకు పోయి కుటుంబం అనే మహా వృక్షాన్ని కూకటి వేళ్ళతో పెకిలి వేస్తున్నాయి.ఏది ఏమైనా గృహిణులు, యువతులు,విద్యార్థినీ లు ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండటమే మంచిదనే అభిప్రాయం పలువురి నుండి వినిపిస్తోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ముందుగానే మేలుకోవడం మంచిది కదా.

# పోలీస్ ఫిర్యాదులకు బహుభాషా 'ఏఐ కాపీరైటర్?' యాప్

- దేశంలోనే తొలిసారిగా ఏఐ కాపీరైటర్ - ఏఐ కాపీరైటర్ యాప్‌ను ప్రారంభించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్
- పోలీస్ స్టేషన్లలో తొలుత అందుబాటులోకి రానున్న యాప్





**హైదరాబాద్ మే 23 (ప్రజాజ్యోతి) :** పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషా పరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏఐ కాపీరైటర్ అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలో శనివారం ఏఐ కాపీరైటర్ యాప్ ను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. దాని పనితీరును పరిశీలించారు. నగరంలోని 80కి పైగా పోలీస్ స్టేషన్లలో తొలుత అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, బాధితులు తమ మాతృభాషలో చెప్పే ఫిర్యాదులను పోలీసులు తక్షణమే రికార్డు చేసి, అనువదించుకోవచ్చు. హైదరాబాద్ వంటి మెట్రో నగరంలో తెలుగు, ఇంగ్లీష్ రాని ఇతర రాష్ట్రాల వలస కార్మికులు, పర్యాటకులు ఫిర్యాదు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భాష అర్థం కాక ఎఫ్.ఐ.ఆర్ నమోదులో జాప్యం జరగడం, సమాచారం తప్పుగా నమోదవ్వడం వంటి సమస్యలకు ఈ యాప్ స్వస్తి పలకనుంది. 10కి పైగా ప్రధాన భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం ఈ యాప్ సొంతం. ఈ వినూత్న యాప్ ను బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సంస్థతో పాటు ఇంటర్న్ పాగ్రో చందు సహకారంతో హైదరాబాద్ సిటీ పోలీస్ రూపొందించింది. ఏఐ కాఫీరైటర్ అప్ పనితీరును హైదరాబాద్ పోలీసు అధికారులు పరిశీలిస్తున్న సందర్భం. బహుభాషా సౌలభ్యం: హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీ వంటి 10 భాషల్లో మాట్లాడితే, అది వెంటనే అక్షర రూపంలోకి మారి, పోలీసులకు అర్థమయ్యే భాషలోకి అనువదించబడుతుంది. వేగం-**కచ్చితత్వం :** గంటల తరబడి పట్టే ఫిర్యాదు ప్రక్రియను కేవలం సెకన్లలోనే పూర్తి చేయవచ్చు. అనువాదకుల కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు.

**పారదర్శకత :** ఫిర్యాదు రికార్డ్ చేసిన అధికారి వివరాలు, సమయం వంటివి ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో నిక్షిప్తమవుతాయి. దీనివల్ల రికార్డులను తారుమారు చేసే అవకాశం ఉండదు.

**మల్టీ-పార్టీ లేబులింగ్ :** బాధితుడు, నిందితుడు లేదా సాక్షులు మాట్లాడే మాటలను వేర్వేరుగా గుర్తించి రికార్డ్ చేస్తుంది. ఆధునిక పోలీసింగ్ పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా హైదరాబాద్ సిటీ పోలీస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పనితీరులో మరింత సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో టెక్నాలజీ ఆధారిత పాలనకు ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగానే.. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను పక్కాగా రూపొందించడానికి ఇప్పటికే 'సి-మిత్ర' లో ఏఐ సాంకేతికతను పోలీస్ శాఖ విజయవంతంగా అమలు చేస్తోంది. అలాగే సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి విధులను కేటాయించే ప్రక్రియలో ఏఐను వాడుతోంది. గతంలో ఉన్న మ్యాన్యువల్ పద్ధతుల స్థానంలో ప్రవేశపెట్టిన ఈ ఆటోమేటెడ్ విధానం వల్ల, ఎటువంటి పక్షపాతం లేకుండా సిబ్బందికి పోస్టింగ్‌లు కేటాయించబడుతున్నాయి. ఇది వ్యవస్థలో పూర్తి పారదర్శకతను పెంచుతోంది. సోషల్ మీడియాలో సమాజ శాంతికి భంగం కలిగించే అంశాలను గుర్తించేందుకు 'సాక్-ఐ' అనే ఏఐ ఆధారిత యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆన్‌లైన్ కంటెంట్‌ను నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా, మహిళల, చిన్నారుల భద్రతకు విఘాతం కలిగించే పోస్టులను కనిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. తాజాగా ఫిర్యాదుల నమోదు ప్రక్రియను కూడా ఏఐతో అనుసంధానించింది. అందుకు ఏఐ కాప్‌రైటర్ యాప్ ను రూపొందించింది. దీనివల్ల ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు మరింత వేగంగా, క్రమబద్ధంగా నమోదవుతాయి. పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఏఐ ఆధారిత మల్టీలింగ్వల్ కంప్లైంట్ రికార్డర్‌ను అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు.హైదరాబాద్ ఒక గ్లోబల్ సిటీ కావడంతో ఇక్కడ తెలుగు, ఇంగ్లీష్ రాని వలసవచ్చిన ఇతర రాష్ట్రాల వారు, విదేశీయులు ఎందరో ఉంటారు. భాష తెలియకపోవడం వల్ల ఫిర్యాదు చేయడంలో జాప్యం జరగడం లేదా సమాచారం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలకు ఈ యాప్ చెక్ పెట్టనుంది. బాధితుడు తన మాతృభాషలో మాట్లాడితే, ఈ యాప్ దానిని వెంటనే గుర్తించి, అనువదించి, అధికారిక రికార్డుగా మారుస్తుంది. మాట్లాడిన ప్రతి 5 సెకన్లకు సమాచారం అప్‌డేట్ అవుతుంది. ఈ సాంకేతికత వల్ల ముఖ్యంగా వలస కార్మికులు, మహిళలు, వృద్ధులకు పోలీసు సేవలపై భరోసా పెరుగుతుంది.

బాధితులు చెప్పే ప్రతి మాటను యథాతథంగా నమోదు చేయడం వల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగి, తద్వారా నిందితులకు శిక్ష పడే అవకాశాలు మెరుగుపడతాయి. దీనివల్ల పోలీసు అధికారులకు టైపింగ్ భారం తగ్గడమే కాకుండా, రికార్డుల నిర్వహణ పద్ధతి ఏకరీతిగా ఉంటుంది.

అని ఆయన తెలిపారు.న్యాయం పొందడానికి భాష ఎప్పటికీ అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ ఏఐ కాప్‌రైటర్ ఆధునిక పోలీసింగ్‌లో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని 'స్మార్ట్ పోలీసింగ్' ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడమే హైదరాబాద్ సిటీ పోలీస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు సీపీ(క్రైమ్స్ అండ్ సిట్) ఎం.శ్రీనివాసులు, అదనపు సీపీ(లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ (ఎస్ఎమ్ఐటీ) సీహెచ్ రూపేష్, ఐపీఎస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రమేశ్, బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌బజార్ ట్రాఫిక్ సమస్యకు సామరస్య పరిష్కారం

ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతో వ్యాపారుల్లో హర్షం







**బోయిన్‌పల్లి, మే 23 (ప్రజాజ్యోతి) :** తిరుమలగిరి లాల్‌బజార్ మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ తీసుకుని సామరస్యపూర్వక పరిష్కారానికి మార్గం సుగమం చేశారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మురళీ ముదిరాజ్ ఆధ్వర్యంలో వ్యాపారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ ఉన్నతాధికారులతో కలిసి శనివారం మార్కెట్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, వ్యాపారులతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపారుల జీవనాధారానికి ఎలాంటి భంగం కలగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.పెరిగిన ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో వ్యాపారులు కూడా అధికారులకు సహకరిస్తూ వ్యాపారాలు కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు.ఎమ్మెల్యే చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... ప్రజల క్షేమం, వ్యాపారుల అభివృద్ధి రెండూ సమానమే. సామరస్యంతోనే ప్రతి సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.

# పరిగిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

## ఆరుగురు అరెస్ట్, నగదు స్వాధీనం



**పరిగి, మే 23 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా ఆధ్వర్యంలో శనివారం పరిగి పట్టణంలో పేకాట స్థావరాలపైన ఆకస్మిక దాడి నిర్వహించారు. పరిగి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక భవనంపై కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం ఈ దాడి చేపట్టింది. ఈ దాడిలో పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 31,450/- ల నగదు, పేక ముక్కలు అలాగే 5 మొబైల్ ఫోన్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వెంటనే పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా తెలిపారు.

# ఆరవ రోజు వివోల నిరసన ధర్నా

- ఉద్యోగ భద్రత కల్పించాలి - కనీస వేతనం ఇవ్వాలి



**బషీరాబాద్ మే 23 ప్రజా జ్యోతి :** ఆరవ రోజు కొనసాగుతున్న వివో ల నిరసన ధర్నాలో భాగంగా ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సమైక్య భవనం ముందు మండల వివోలు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ మహిళ సంఘాల అభివృద్ధి కృషి చేస్తున్నప్పటికీ తమకు సరైన వేతనాలు ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి విధుల్లో ఉన్న వివో లను శాశ్వతంగా ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య వివోల అధ్యక్షులు నర్సింలు బుగ్గోజి వెంకటేష్, సాయిలు కవిత, రేణుక, జయమ్మ, చిత్ర,ఈశ్వరమ్మ,రాదిక, మౌనిక,బాగ్యమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివో లు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ ఐఐసి ట్రంక్ లైన్‌లోని పూడికతీత పనులు చేపట్టాలి

ఐల మేనేజర్ నీలం విజయ్‌కు వినతి పత్రం ఇచ్చిన సాయిజెన్ శేఖర్



**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి :** నాచారం పారిశ్రామిక వాడలోని వర్షపు నీరు అలాగే మురుగు నీరు వెళ్లడానికి అన్నపూర్ణ కాలనీ పక్కనున్న లక్ష్మీ టార్చ్ కంపెనీ గుండా నిర్మించిన ట్రంకు లైన్ మ్యాన్ హోల్‌లో చాలా వరకు పూడిక ఏర్పడి ఉన్నవి,వర్షాకాలం లోపు ఈ పైప్ లైన్ లోని పూడిక తొలగింపు పనులు చేపట్టాలని టి ఎస్ ఐ ఐ సి నాచారం కమిషనర్ కార్యాలయంలోని ఐలా మేనేజర్ నీలం విజయ్ కు వినతి పత్రాన్ని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సకాలంలో పూడికతీత పనులు చేపట్టలని లేదంటే ఇందిరానగర్ ముంపుకు గురయ్యే అవకాశము ఉందని తక్షణమే పనులు చేపట్టాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో బారాసా నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ సంస్థ స్కాపియాకు పెట్టుబడులు సమీకరణ

**హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :** భారత్‌లోని ప్రముఖ ట్రావెల్-ఫిన్ టెక్ సంస్థల్లో ఒకటైన స్కాపియా, జనరల్ క్యా టలిస్ట్ నేతృత్వంలో నిర్వహించిన పెట్టుబడి సమీకరణలో 63 మిలియన్ డాలర్లను సమీకరించిందని స్కాపియా వ్యవస్థాపకుడు, సీఈవో అనిల్ గోటేటి శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనరల్ క్యాటలిస్ట్ ఇండియా, మెనా సీఈవో నీరజ్ అరోరా, ఇన్వెస్టర్లు పీక్ వీఎక్స్ పార్ట్నర్స్ కు చెందిన సాక్షి చోప్రా, జెడ్-47 ఎండీ విక్రమ్ వైద్యనాథన్ లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ పెట్టుబడి రౌండ్ తో స్కాపియా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది వినియోగ దారులకు విస్తరించడంతో పాటు, ఉత్పత్తులు, బృందాల అభివృద్ధిలో ఏఐ-ఫస్ట్ విధానాన్ని మరింత వేగవంతం చేయనుందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్లాట్ ఫామ్ లో ఫ్లైట్ బుకింగ్స్ 5 నుం చి 6 రెట్లు, హోటల్ బుకింగ్స్ 8 రెట్లు పెరిగాయన్నారు. ముఖ్యంగా టయర్-2, టయర్-3 నగరాల నుంచి బుకింగ్స్ లో గణనీయమైన వృద్ధి నమోదైనట్లు చెప్పారు.

## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్

కరీంనగర్ బ్యూరో, మే 23( ప్రజాజ్యోతి ): భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ తెలిపారు.



రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

## 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

### మండల వ్యవసాయాధికారి జ్యోతి

కొడిమ్యాల, మే 23, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ




చేస్తుందని మండల వ్యవసాయాధికారి జ్యోతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సొసైటీలో విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్యాక్స్ ఛైర్మన్ రాజన ర్సింగరావు, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఆగ్రోస్ కేంద్రాల్లో జనుము, జీలుగ పచ్చిరొట్టె విత్తనాలు 50 శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సంబంధిత రైతువేదికలో ఏఈఓ వద్ద పర్మిట్ తీసుకుని విత్తనాలు పొందవచ్చన్నారు. జీలుగ 30 కిలోల సంచి ధర రూ.2452.50 కాగా, జనుము 40 కిలోల సంచి ధర రూ.3110గా నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ ప్రతులతో రావాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఏఈఓ తేజస్విని, పాక్స్ సీఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న దర్శకంచుకున్న ఎస్ పి

మల్యాల,మే 23, ప్రజా జ్యోతి : కొండగట్టు అంజన్న ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎస్పీ కి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం జరిపించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉప ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ ఎస్పీకి శేష వస్త్రం కప్పి లడ్డు



ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్ర శేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, స్థానిక ఎస్సై నరేష్ తదితరులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన సత్రం కు లక్ష విరాళం

మల్యాల, మే 23, ప్రజా జ్యోతి: కొండగట్టు ఆంజనేయస్వామి నిత్య అన్నదాన సత్రానికి ఒక భక్తుడు లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటి గూడ వాస్తవ్యులు ఉప్పు కిరణ్ శ్రీలత దంపతులు కొండగట్టు అంజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం నిమిత్తము నిత్యాన్నదానంకు ఒక లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు విరాళాధాతకు రసీదు అందజేశారు .ఉప ప్రధాన అర్చకులు శ్రీ మారుతీ ప్రసాద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు.



## అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మే 23( ప్రజాజ్యోతి ): జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి సత్వరమే పూర్తి




చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులు, ఐకెపి వీవో భవనాల నిర్మాణం, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, తాగునీటి సమస్యల నివారణ చర్యలు తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాస్థా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఐకెపి ఏపీఎంలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఏఈలు, డీఈలు, ఈఈలు.. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పనులకు సంబంధించిన జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అధికారులకు కీలక సూచనలు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో పాఠశాలల్లో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణం, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంకా పనులు ప్రారంభం కాని ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.



అధికారుల నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఐకెపి వీవో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జూన్ 2 తర్వాత ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్న నేపథ్యంలో జిల్లాలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని రకాల పెన్షన్లకు సంబంధించి కేవైసీ అప్డేట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పని చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఇంచార్జి జెడ్పి సీఈవో పవన్ కుమార్ డి ఆర్ డి ఓ గీత డిపిఓ జగదీశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జిల్లాస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ పేరిట మాయ?

**పుట్టగొడుగుల్ల వెలుస్తున్న వాటర్ ప్లాంట్ లు ,?**
**ఆరోగ్యం కోసం తాగితే అనారోగ్యం ఎదురయ్యే పరిస్థితి?**
**తనిఖీలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,**

ఎండపల్లి, మే 23, ప్రజా జ్యోతి : ప్రస్తుత జీవనశైలిలో ప్రజలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటుపడ్డారు. ఆరోగ్యం కోసమని తాగుతున్న మినరల్ వాటర్ , వాటర్ ప్లాంట్ నిర్వాహకుల్ నిర్లక్ష్యం వల్ల ఎక్కువ మొత్తంలో రసాయనాలు కలపడం వల్ల తర్వాత రోజుల్లో అనారోగ్యాల బారిన పడేలా చేస్తోందని పలువురు హెచ్చరిస్తున్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోనీ కొన్ని గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జననివాసాల మధ్య వేల ఫీట్ల లోతులో బోరువేసి, నిబంధనలు పాటించకుండా ప్లాంట్ లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో తూతూమంత్రంగా బోరు నీటిలో కొన్ని కెమికల్ కలిపి నీరు సరఫరా చేస్తున్నారు. నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్ పై అధికారులు తనిఖీలు నిర్వహించి అన్ని పోషక విలువలతో కూడిన మిశ్రమాలు, లవణాలు కలిగి ఉన్నాయని నిర్ధారించి చెప్పే పరిస్థితుల్లో అధికారులు లేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**బీఐఎస్ నిబంధనలు ఇలా?**

ఒక ప్లాంట్ ఏర్పాటు కోసం నాణ్యమైన పాలిథిలిన్, పాలీ ప్రొఫలైన్ తో తయారు చేసిన నీటి డబ్బాలు మాత్రమే వాడాలి. నిత్యంనీటిని నాణ్యత పరిశీలించేందుకు రసాయన ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇదేంలేకుండా ఒక రేకుల షెడ్డు, సింథటిక్ ట్యాంక్స్, తక్కువ మొత్తంలో నాసిరకం నీటిశుద్ధి యంత్రంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దుస్థితి నెలకొన్నది. నిబంధనల ప్రకారం పదిసార్లకు పైగా చేయాల్సిన శుద్ధి ప్రక్రియను నాణ్యతలేని రసాయనాలను వాడీ 1, 2 సార్లు శుద్ధి చేసి డబ్బాలు నింపుతున్నారు. చౌక రసాయనాలు వాడి 20 లీటర్ల డబ్బాను రూ.10 నుంచి రూ.20 కూల్ వాటర్ కు 40 నుండి 50 వరకు విక్రయిస్తున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు,

**కలుషితంగా నీటి సరఫరా డబ్బాలు..?**

రెండు, మూడు దశల్లో కడగాల్సిన నీటి డబ్బాలను కడగకుండానే ఆటో ట్రాలీలో ఉంచి వాటర్ నింపుతున్నారని తెలుస్తోంది.ట్రాలీలో ఉండే డబ్బాల్లో నాచు కూడా పేరుకు పోయి ఒక రకమైన వాసన వెదజల్లుతుందని, వాటిని హోటల్లో గృహ సముదాయాలకు దుకాణాలకు ఆటోల ద్వారా సరఫరా చేస్తున్నారు. అక్కడ నీటిని వాడేలోపు మరోరోజు నిల్వ ఉండడంతో నీటిలో సూక్ష్మజీవులు ఉత్పన్నమై తాగిన వారికి ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే వైద్య నిపుణులు మినరల్ వాటర్ తాగడంతో మోకాళ్ల నొప్పులు వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంత మోతాదులో రసాయనాలు కలపాలో తెలియకపోవడంతో వారు చేసే తప్పిదాల వల్ల ప్రజలకు గొంతు కీళ్ల నొప్పులు శరీరం తేమ కూలిపోవడం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



**అధికారులు తనిఖీలు చేపట్టాలి ?**

నిబంధనలు పాటించకుండా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్స్ పై అధికారుల దృష్టి సారించి,తనిఖీలు చేపట్టాలని ,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను కట్టడి చేయాలని నీటి శుద్ధి ప్రక్రియ చేయకుండా నిర్వహిస్తున్న ప్లాంట్లను తనిఖీ చేసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యత ప్రమాణాలను అతిక్రమించి నిర్వహిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## అనుమతులు లేకుండా 24 తాటి చెట్ల నరికివేతపై ఆగ్రహం

### రాగినేడు గ్రామంలో రైతు చర్యపై గౌడ సంఘం ఫిర్యాదు

### ఎక్సైజ్ శాఖ విచారణకు రంగం సిద్ధం

పెద్దపల్లి ప్రతినిధి, మే 23 ప్రజా జ్యోతి: గ్రామంలో తాటి చెట్ల నరికివేత వివాదాస్పదంగా మారింది. గ్రామానికి చెందిన రైతు యాదగిరి రాజయ్య ఎలాంటి ముందస్తు సమాచారం, అధికారిక అనుమతులు లేకుండానే





24 తాటి చెట్లను నరికివేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై గ్రామ గౌడ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసింది. స్థానికుల వివరాల ప్రకారం, తాటి చెట్లు గౌడ సమాజ జీవనాధారానికి, సంప్రదాయ వృత్తికి కీలకమైన వనరులుగా పరిగణించబడతాయి. అలాంటి చెట్లను గౌడ సంఘం అనుమతి, సంబంధిత శాఖల పరిశీలన లేకుండా నరికివేయడం పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా చెట్ల తొలగింపు జరగడం పలు అనుమానాలకు తావిస్తోందని గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాగినేడు గౌడ సంఘం నాయకులు పడాల అంజయ్య గౌడ్, తోడేటి తిరుపతి గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, పడాల తిరుపతి గౌడ్ తదితరులు మాట్లాడుతూ, "తాటి చెట్ల నరికివేతకు ముందు గౌడ సంఘానికి సమాచారం ఇవ్వలేదు. ఎక్సైజ్ శాఖ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. గ్రామంలో ఒక వ్యక్తి స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకుని చెట్లను నరికివేయడం సరైంది కాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కలిసి ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు అందజేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు, ఫిర్యాదు స్వీకరించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఘటనపై విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. చెట్ల నరికివేతకు సంబంధించి అనుమతులు తీసుకున్నారా? లేక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా? అనే కోణాల్లో దర్యాప్తు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : భోంపెల్లి సురేందర్ రావు

ముస్తాబాద్, మే 23( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ పూర్తిగా నీరుగారిపోయి నిర్వీర్యమైన పరిస్థితి నెలకొందని



విమర్శించారు. స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నప్పటికీ, విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి తన పదవీకాలం పూర్తికాకముందే రాజీనామా చేయడం రాష్ట్ర విద్యాశాఖలో నెలకొన్న గందరగోళానికి నిదర్శనమని పేర్కొన్నారు. అసలు ఆ శాఖలో ఏమి జరుగుతుందో ముఖ్యమంత్రికే అవగాహన లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవుతున్నట్టే విద్యాశాఖను కూడా నిర్లక్ష్యం చేస్తూ, తెలంగాణ పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, చీకోడ్ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రంగురంగుల ఆకర్షణీయమైన స్కూల్ బ్యాగులు

## అందుబాటులో ఛాయిస్ స్పోర్ట్స్ షాప్ యజమాని జానీ
## నాణ్యతకు, నమ్మకానికి మారుపేరు 'ఛాయిస్ స్పోర్ట్స్'

– అందరికీ అందుబాటులో సరసమైన ధరలకే

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వినియోగదారుల నమ్మకాన్ని చూరగొంటూ, నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న స్టేషన్ రోడ్డు ఎక్సలెంట్ ఫుట్వేర్ ఎదురుగా ' ఛాయిస్ స్పోర్ట్స్' లో సరికొత్త హంగులతో నూతన విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకుని రకరకాల స్కూల్ బ్యాగులు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా, విభిన్న రంగులు, డిజైన్లలో లభించే






అత్యాధునిక స్కూల్ బ్యాగులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. కేవలం స్కూల్ బ్యాగులే కాకుండా, ప్రయాణాలకు సౌకర్యవంతంగా ఉండే విభిన్న బ్రాండ్ల సూట్ కేసులు కూడా ఇక్కడ లభిస్తాయి. మహిళల కోసం ట్రెండీగా ఉండే లేడీస్ హ్యాండ్ బ్యాగ్స్, పర్సులు సరికొత్త డిజైన్లలో అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా, అన్ని వయసుల వారికి సరిపోయేలా అద్భుతమైన క్వాలిటీ గల షూస్, చెప్పల్స్ (పాదరక్షలు) కలెక్షన్స్ కూడా సిద్ధంగా ఉన్నాయి. మార్కెట్ ధరలతో పోలిస్తే, ఇక్కడి ఉత్పత్తులన్నీ అందరికీ అందుబాటులో ఉండే రీజనబుల్ ధరలకే లభించడం విశేషం. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, మన్నికైన వస్తువులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రొపరేటర్ జానీ తెలిపారు. మధ్యతరగతి, సాధారణ ప్రజల బడ్జెట్‌కు లోబడే ఈ ధరలను నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ షోరూమ్‌ను సందర్శించి నచ్చిన వస్తువులను కొనుగోలు చేయాలని 'ఛాయ్ స్పోర్ట్స్' యాజమాన్యం కోరుతోంది.

## నేటి విద్యార్థులే రేపటి
## భావి భారత నిర్మాతలు: షాదిక్ అహ్మద్

భద్రాచలం టౌన్ , మే 23 ప్రజాజ్యోతి



నేటి విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలతో ఎదిగినప్పుడే భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు పడతాయని జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్ పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ భద్రాచలం, సారపాక శాఖలు మరియు ఎస్ఐఓ ఆధ్వర్యంలో భద్రాచలం జామా మసీదులో నిర్వహించిన మూడు రోజుల ఉచిత రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపు బుధవారంతో విజయవంతంగా ముగిసింది.

**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

ఈ సందర్భంగా షాదిక్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు గంజాయి, మద్యం వంటి మాదక ద్రవ్యాలకు, స్మార్ట్‌ఫోన్ల దుర్వినియోగానికి బానిస కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.

**నిర్దేశ్యంతో ముందుకు సాగాలి**

జిల్లా అధ్యక్షులు తజుద్దీన్ ప్రసంగిస్తూ.. మానవ జీవితానికి ధార్మిక విలువలు అత్యంత ముఖ్యమని, ఖురాన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స) బోధనలు జీవితాన్ని సన్మార్గంలో ఉంచుతాయని చెప్పారు. విద్యార్థులు చదువు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, స్పష్టమైన లక్ష్యంతో భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు భద్రాచలం, బూర్గంపహాడ్, చర్ల మరియు సారపాక పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భద్రాచలం పట్టణ ప్రముఖులు ఆర్థిక సహకారాన్ని, వివిధ మసీదు కమిటీలు సంపూర్ణ సహకారాన్ని అందించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు తజుద్దీన్, షరీఫ్, భద్రాచలం అమీరే ముఖామి మునాఫ్, సారపాక అమీరే ముఖామి జహీర్, ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, జమాత్ కార్యకర్తలు, పట్టణ ఎస్ఐఓ శాఖ ప్రతినిధి అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

### సొంతింటి కల
## నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది

- పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, మే 23 (ప్రజాజ్యోతి) :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద ప్రజలకు శాశ్వత గృహ సౌకర్యం కల్పించడం, సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుండడం ఆనందంగా ఉందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని బెస్తగూడెంలో పిట్ట ముతమ్మ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, అర్హులైన ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ డీఈ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ పావని, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, భద్రాద్రి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివ సైదులు, బానోత్ లక్ష్మణ్, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పాతూరు వెంకన్న, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, కురం రవి, తుపూడి శ్రీను, జర్పుల జగన్, దొడ్డపునేని మధు, తాత ప్రసాద్, తమ్మిశెట్టి సాంబ, ఆముదాల శ్యామల, వేముల స్వరూప, బత్తుల శ్రీను, పళ్లెం నగేష్, మోడం ముత్యాలరావు, కట్ట నరసింహ, డేగల కృష్ణారావు, గుమస్తాల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

ఇల్లందు, మే 23, ప్రజాజ్యోతి:





క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోట లలితా శారద, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పింగళి నరేష్ లు అన్నారు. ఇల్లందులోని 24 ఏరియాలో గల సింగరేణి రన్స్ అండ్ గోల్డ్ స్టేడియం లో గత నెల రోజులుగా ఫుట్ బాల్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. మాజీ వార్డు కౌన్సిలర్ లలితా శారద భర్త తోట రమేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ఛాంపియన్స్ 2026 ఫుట్ బాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులకు ఫుట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. చిన్నారులు చదువుతోపాటు క్రీడల్లో వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాసు నర్సి, మాదాసు సుమన్, తోట అరుణ్, కీర్తి రవి, రాకేష్, రవిచంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేత
- కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన -- కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్- 2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం, మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట అవశేషాలను కాల్చినపుడు హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు
## విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి
- బిల్లు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాలి
- ఎరువులు, విత్తనాల కొనుగోలుపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాబోయే సాగు సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ ధరలకు విత్తనాలు అందిస్తామని, అధిక దిగుబడి వస్తుందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని, రైతులు అలాంటి మోసపూరిత ప్రచారాలను నమ్మకుండా అధికారిక లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అనధికారిక వ్యక్తులు లేదా గుర్తింపు లేని వ్యాపారుల వద్ద నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలని, వ్యవసాయ శాఖ సూచించిన ధృవీకరించిన రకాల విత్తనాలనే వినియోగించాలని, తెలియని కొత్త రకాల విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విత్తనాలను కొనుగోలు చేసే ముందు సంబంధిత వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులపై సమాచారం తెలిసినా లేదా ఎవరైనా అనుమానాస్పదంగా విక్రయించే ప్రయత్నం చేసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1077 కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అప్రమత్తంగా వ్యవహరించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చెట్టును ఢీకొన్న ఆటో.. ముగ్గురి పరిస్థితి విషమం..

మణుగూరు క్రైమ్, మే 23, (ప్రజాజ్యోతి) :





మణుగూరు భద్రాచలం ప్రధాన రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాళ్లకొమ్మూరు క్రషర్ మిల్లు సమీపంలో వేగంగా వెళ్తున్న ఒక ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా ప్రస్తుతం వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా వారు కరకగూడెంకు చెందిన వారిగా సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పర్సంటేజీ అయితనే సినిమా ఆడుద్ది

పెద్ది సినిమా నుంచే మొదలు పెడదాం
రెంటల్ సిస్టమ్ కాలం చెల్లిన విధానం
తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ది సినిమా విడుదల చేయాలంటే తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమా అయినా పర్సంటేజ్ కావాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. శనివారం తెలంగాణ



ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.. 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కమిటీతో రెండు, మూడు సార్లు చర్చలు జరిగాయి. హరిహర వీరమల్లు రిలీజ్ సమయంలో.. రెండు నెలల్లో మా సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. 'కానీ, సంవత్సరం గడిచిపోయింది. పెద్ది సినిమాకు మాకు పర్సంటేజ్ కావాల్సిందే. మమ్మల్ని నిర్మాతలు రెచ్చగొడుతున్నారు. మొదట మూడు వారాలు అన్నారు.. ఇప్పుడు ఆరు వారాలు అంటున్నారు. పర్సెంటేజ్ సిస్టమ్ అయితేనే సినిమాలు ఆడిస్తాము. 120 మంది థియేటర్స్ ఓనర్లు దీనస్థితిలో ఉన్నారు. పర్సంటేజ్ సిస్టంను కావాలనే నిర్మాతలు లేట్ చేస్తున్నారు. మాకు పర్సెంటేజ్ విధానం కావాల్సిందే. అది ఎంత ఇస్తారో చెప్పండి. 10,15 ఏళ్ల కింద థియేటర్స్‌కి మంచి రెవెన్యూ ఉండేది. ఇప్పుడు ఎగ్జిబిటర్స్‌కి రెవెన్యూ రావడం లేదు. కానీ, నిర్మాతలకు 14 రకాలుగా ఆదాయం వస్తోంది'.. పర్సంటేజ్ విధానం కొత్త విషయం కాదు. అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఉంది. కాబట్టి కూర్చుని పర్సంటేజ్‌ను తేల్చండి. అన్ని సినిమాల రిలీజ్ సాఫీగా జరుగుతుంది. మీటింగ్‌లో కూడా పర్సంటేజ్‌కు సైన్ చేస్తేనే పెద్ది రిలీజ్‌కు ఒప్పుకుంటామని చెప్పాము. సబ్ కమిటీలో మెంబర్స్‌గా ఉండి.. మాకు కావలసిన పర్సంటేజ్‌ను సాధించుకుంటాం. మెగాస్టార్ చిరంజీవి పిలిస్తే వెళతాం. పెద్దమనిషికి మా బాధలు చెప్పుకుంటాం. పర్సంటేజ్ సిస్టమే ఉండాలి. రెంటల్ మాట వద్దు' అని అన్నారు.

## బక్రీద్ సెలవు 28కి మార్పు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,మే24(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్-అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు. తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28 గురువారం నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి. వాస్తవానికి ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్.. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్-హిజ్జా 10వ రోజు వస్తుంది. ఆ ప్రకారం ముస్లిం పండుగలు చంద్రదర్శనంపై ఆధారపడి ఉంటాయి. అయితే.. ఈసారి దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఒకరోజు ఆలస్యం కావడంతో పండుగ తేదీ మారినట్టు మతపెద్దలు ప్రకటించారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం పండుగ సెలవును 28కి మార్చింది. మే 28న సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మరోవైపు.. మే 28న సెలవు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీచేసింది.

# గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు నిరుద్యోగ యువతకూ మంత్రిమండలి గుడ్ న్యూస్ చెప్పింది.



కరీంనగర్ జిల్లా గంగాధరలోని డిగ్రీ కళాశాలలో నియామకాలకు పచ్చజెండా ఊపింది. 20 రెగ్యులర్ టీచింగ్ పోస్టులు, 6 నాన్ టీచింగ్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన మరో 3 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మహబూబాబాద్ జిల్లా కె.సముద్రం అగ్నిమాపక కేంద్రానికి సంబంధించి 18 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్‌లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాలన్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీఆఃూలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ హాకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అందుకే నెక్ట్స్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దావోస్‌లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించాం అని తెపిపారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటివరకు ఎక్కువగా తయారీ మీద దృష్టి ఉంటే, ఇక నుంచి విలువైన ఇన్నోవేషన్ మీద ఎక్కువ ఫోకస్ పెడతాం. రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకొస్తున్నాం. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణకు రావడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందని మంత్రులు వివరించారు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

మొదటిపేజీ తరువాయి..

ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్స్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని



వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఎఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.
భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

మొదటిపేజీ తరువాయి..

మీడియాలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు నాలుగు రోజులకు ఒకసారి పెంచటం జరిగింది. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరల పెంపు మధ్య 4 రోజుల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన అంశంపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును రాత్రి టైంలో అనౌన్స్ చేసేవాళ్లు.. రేపటి ఉదయం పత్రికల్లో ఆ వార్త వచ్చేసింది. ఇప్పుడు ఈ విధానం మారింది. అర్ధరాత్రి తర్వాత.. తెల్లవారుజామున ధరల పెంపు ప్రకటన చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల సమయంలోనే ఈ వార్త జనానికి తెలుస్తుంది. పెంచిన ధరలు ఈ ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయని ప్రకటిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు అనేది టీవీల్లో, సోషల్ మీడియాలో చూసి మాత్రమే జనం తెలుసుకుంటున్నారు.

## రైతులకు ఆధునిక టెక్నాలజీల ను అందించాలి

డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి
వ్యవసాయ వర్సిటీలో విత్తన వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,మే23(ప్రజాజ్యోతి): భవిష్యత్ వ్యవసాయ రంగంలో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్స్ వినియోగం ప్రాముఖ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసారు. తదనుగుణం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాల్ని మంత్రి



అభినందించారు. రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పర్యటించారు. తొలుత మంత్రి గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, టెక్నాలజీని సందర్శించి ఆధునిక డ్రోన్స్ వినియోగం పై చేస్తున్న పరిశోధన ల గురించి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలని సందర్శించి ఇప్పటికే కొన్ని రోబోలని వ్యవసాయ రంగం లో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలని మంత్రి అభినందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రం లోని రైతాంగం యాజమాన్యం పరిధి లో ఉన్న మొత్తం భూమి లో సుమారు 9.3 శాతం భూమి సాగు లో లేదని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన విత్తన వారోత్సవాలు కార్యక్రమాన్ని మంత్రి లాంఛనం గా ప్రారంభించి పది మంది రైతులకు వివిధ పంటలకి చెందిన నాణ్యమైన మూల విత్తనాలని పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం చాలా అభినందనీయం అని మంత్రి అన్నారు.కొన్ని విత్తన కంపెనీల మాయ మాటలకి మోసపోకుండా రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు వినియోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదే విధంగా రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటు తో దేశం లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు తో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు నిరంతరం రైతుల తో మమేకం అయి వారికి కావలసిన పరిష్కారాలు అందించా లన్నారు. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అనేక అదునాతన టెక్నాలజీ లని విశ్వవిద్యాలయం రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి సూచించారు. సాగుకు కీలకం అయిన నాణ్యమైన విత్తనాలని రైతాంగానికి అందించాలనే ఉద్దేశం తో గత ఏడాది నుంచి ఈ విత్తన పంపిణి కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. కార్యక్రమం లో పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్,డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై.చంద్రమోహన్ శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

మొదటిపేజీ తరువాయి..

మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి



కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంసరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

## 25 నుంచి 'రైతు గోస- భాజపా భరోసా'

మొదటిపేజీ తరువాయి..

తొలిరోజు తాండూరులో.. రెండో రోజు గజ్వేల్, భువనగిరి, వరంగల్‌లో.. మూడో రోజు భూపాలపల్లి, కాటారం, మంథని, పెద్దపల్లిలో పోరుబాట నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలపనున్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో పోరుబాట కొనసాగనుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ ఇందులో పాల్గొననున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967